# పతాకం న్యూస్

APTEL/25/A2082

PATHAKAM NEWS TELEGU DAILY // తెలుగు దినపత్రిక

సంపుటి : 01 | సంచిక : 81 | విశాఖపట్నం | 21-12-2025 ఆదివారం | చీఫ్ ఎడిటర్ : శ్రీనివాస్ లెక్కల | పేజీలు: 8 | వెల: రూ.5/-

Volume : 01 | Issue : 81 | VISAKHAPATNAM | 21-12-2025 SUNDAY | CHIEF EDITOR: SRINIVAS LEKKALA | Pages:8 | Rate: Rs.5/-

Visakhapatnam, Srikakulam, Allurisitarama, Rajamahendravaram, Vijayawada, Tirupati, Anathapuram



**రిపోర్టర్లు కావలెను**

పతాకం న్యూస్ — PATHAKAM NEWS TELEGU DAILY — తెలుగు దినపత్రిక

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు శ్రీకాకుళం, పాడేరు, గోదావరి జిల్లాలు తో పాటు ఆంధ్రప్రదేశ్‌లో గల రాయలసీమ, జిల్లాలో జిల్లా రిపోర్టర్స్ కావలెను.

అనుభవం ఉన్న వారికి మొదట ప్రాధాన్యత ఇవ్వబడును.

ప్రతి వార్త ఉన్నది ఉన్నట్టుగా రాసి చూపిద్దాం రండి...

ఆఫీస్ ఇంఛార్జ్ : ఎల్.కృష్ణ రావు

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

9516171797, 9491286902




## ఆంధ్రప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్‌లో

# భారీ కుదుపు

## 75 ఏళ్ల చరిత్రలో తొలిసారి ఉద్యోగుల భద్రతకు గండి

**(పతాకం మేజర్ న్యూస్)**

ఆంధ్రప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ)లో గత కొన్ని నెలలుగా తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. 75 సంవత్సరాల సుదీర్ఘ చరిత్రలో ఎన్నడూ జరగని విధంగా స్థిర ఉద్యోగులను ఒత్తిడి చేసి రాజీనామాలు చేయించడం, ఇష్టాయి ష్టాలకు తగ్గట్టు కొత్త నియామకాలకు రంగం సిద్ధం చేయడం వంటి ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అసోసియేషన్ అధ్యక్షుడు కేశినేని శివనాథ్ (చిన్ని), కార్యదర్శి సానా సతీష్ నేతృత్వంలోని ప్రస్తుత కమిటీ 2024 సెప్టెంబర్‌లో అధికారం చేపట్టిన తర్వాత ఈ పరిణామాలు వేగం పుంజుకున్నాయి. 2025లో జరిగిన ఎన్నికల్లోనూ ఈ కమిటీయే తిరిగి గెలిచింది.

### విశాఖ స్టేడియం మరమ్మతుల్లో అక్రమాల ఆరోపణలు

గతేడాది చివర్లో విశాఖపట్నంలోని డాక్టర్ వైఎస్సార్ ఏసీఏ-వీడీసీఏ క్రికెట్ స్టేడియం మరమ్మతులకు సుమారు 70 కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. అయితే అసోసియేషన్ ఇంజినీరింగ్ విభాగం అధికారులు చేయని పనులకు బిల్లులపై సంతకాలు చేయడానికి నిరాకరించారు. దీంతో అధ్యక్షుడి సొంత కంపెనీకి చెందిన సిబ్బంది ద్వారా పనులు పూర్తి చేయించి, అధికారిక ఇంజినీర్ల సంతకాలు లేకుండానే నిధులు విడుదల చేసి చేసినట్టు ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఇంజినీరింగ్ విభాగం మొత్తాన్ని రాజీనామా చేయాలని మెయిల్ ద్వారా ఆదేశాలు పంపించారు.

### 40 ఏళ్ల అనుభవం ఉన్న అటెండర్‌కు గుండెపోటు

ఏసీఏలో నాలుగు దశాబ్దాలుగా పనిచేస్తున్న అటెండర్ ఖాశీంను ఇటీవల ఉద్యోగం నుంచి తొలగించారు. కారణం ఆయన తెల్లటి షర్టు, ప్యాంటు వేసుకుని ఆఫీసుకు రావడం కమిటీ వారిలో కొందరికి నచ్చలేదు. ఏసీఏ ఇచ్చే టీ-షర్టులు ధరించాలని సూచించగా ఖాశీం దానికి అలవాటు లేదని, ఏకరూప దుస్తులు ఇస్తే వాటిని ధరిస్తానని చెప్పారు. అందుకు కమిటీలోని కొందరు అంగీకరించ లేదు. ఫలితంగా ఉద్యోగం పోగొట్టుకున్న ఆయన ఒత్తిడితో గుండెపోటుకు గురై ప్రస్తుతం విశాఖలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

### సైబర్ క్రైమ్ పోలీసుల ద్వారా బెదిరింపు

ఏసీఏ ఆఫీసు నుంచి సుమారు 50 మంది ఉద్యోగులను విశాఖపట్నం సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌కు పిలిపించి మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. అంతర్గత విషయాలు బయటకు పంపుతున్నారనే ఆరోపణలతో నాలుగు రోజుల పాటు ఫోన్లు ఇవ్వకుండా బెదిరింపులకు పాల్పడ్డారని ఉద్యోగులు తెలిపారు.

### లాయర్‌పై ఒత్తిడి

ఉద్యోగుల తరపున కోర్టుల్లో కేసులు వేస్తున్న లాయర్ హుస్సేన్‌ను బెదిరించి కేసులు ఉపసంహరించేలా ఏసీఏ లోని కొందరు సభ్యులు చేసినట్టు ఆరోపణలు ఉన్నాయి. ఓ రిటైర్డ్ మహిళా క్రికెటర్ ద్వారా ఫోన్ చేయించి అసభ్యంగా మాట్లాడినట్టు ఆరోపిస్తూ హుస్సేన్‌పైనే కేసు పెడతామని బెదిరించినట్టు సమాచారం. దీంతో ఆయన ఏసీఏ ఉద్యోగుల నుంచి కోర్టులో ఉన్న కేసులు ఉప సంహరించుకున్నారు.

### కోచ్‌లు, ఇతర సిబ్బంది తొలగింపు ప్రక్రియ

ఇంజినీరింగ్ విభాగం తర్వాత కోచింగ్ సిబ్బందిని కూడా తొలగించే ప్రక్రియ కూడా ప్రారంభమైంది. బి శ్రీనివాసులు (పేరు మార్చాము) వాలీబాల్ కోచ్ మాట్లాడుతూ త్వరలో నేను రిటైర్డ్ కాబోతున్నాను. అటువంటి నన్ను తొలగించి ఏమి మూటగట్టు కోవాలనుకుంటున్నారు. ఇది సరైన పద్ధతి కాదు. రిటైర్డ్ అయిన ఉద్యోగుల స్థానంలో వారికి కావాల్సిన వారిని నియమించుకోవచ్చు. ఏ పార్టీకి సంబంధం లేకుండా పనిచేస్తున్న తనను ఉద్యోగం నుంచి కారణం లేకుండా తొలగించడం ఏమిటని ప్రశ్నించారు. పైగా ఏసీఏలో నుంచి తొలగిస్తున్న వారికి ఎవ్వరికీ నిబంధనల ప్రకారం నోటీసులు ఇవ్వటం లేదని, బలవంతంగా రాజీనామాలు చేయిస్తున్నారని చెప్పారు. రాష్ట్ర కార్యాలయాన్ని విజయవాడ నుంచి విశాఖకు వైఎస్సార్సీపీ హయాంలో మార్చారు. ఇప్పుడు మళ్లీ విజయవాడకు మార్చే ప్రక్రియలోనూ రాజకీయ ఒత్తిళ్లు ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది. గత వైఎస్సార్‌సీపీ హయాంలో మాజీ ఎంపీ గోకరాజు గంగరాజును తప్పించి రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయి రెడ్డి అనుయాయులు అధికారంలోకి వచ్చినప్పుడు కూడా ఒక్క ఉద్యోగినీ తొలగించలేదని, కానీ ప్రస్తుత కమిటీ మాత్రం భిన్నంగా వ్యవహరిస్తోందని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి వరకు సుమారు 200 మంది ఉద్యోగులను తొలగించినట్లు సమాచారం. ఈ అంశాలపై ఏసీఏ అధికారులు ఇంకా అధికారికంగా స్పందించలేదు.

## జనవరి 26 నాటికి ఏ రోడ్డుపైనా

# చెత్త కనిపించకూడదు: చంద్రబాబు

**అనకాపల్లి, పతాకం న్యూస్:** ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టినా అది తాత్కాలికమే అవుతుందని, అందులో ప్రజలు భాగస్వాములైతేనే అది శాశ్వతమ వుతుందని సీఎం చంద్రబాబు అన్నారు. అనకాపల్లి జిల్లా పర్యటనలో ఉన్న ఆయన తాళ్లపాలెంలో నిర్వహించిన 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వచ్ఛ భారత్‌పై నివేదిక ఇవ్వాలని గతంలో ప్రధాని కోరారని, ఆయన కోరిక మేరకు నివేదిక ఇచ్చినట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడాది కాలంలోనే అనేక మార్పులు తీసుకొచ్చినట్లు తెలిపారు. "అందరి ఆరోగ్యం కోసం చేపట్టే కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలి. యూజ్ రికవరీ, రీయూజ్ విధానంతో ముందుకెళ్లాలి. వాడిన ప్లాస్టిక్ ఇస్తే డబ్బు ఇచ్చేలా చూస్తున్నాం. వ్యర్థాలను వనరుగా, ఆస్తిగా మారుస్తున్నాం. ఉత్తమ పారిశుద్ధ్య కార్మికులకు అవార్డులు ఇస్తున్నాం. వచ్చే ఏడాది జూన్



నాటికి ఏపీని ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా మారుస్తాం. ఇప్పటికే సచివాలయంలో ప్లాస్టిక్ వాడకుండా చర్యలు చేపట్టాం. గత ప్రభుత్వం వదిలిన 86 లక్షల టన్నుల చెత్తను తొలగించాం. రీసైక్లింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నాం. జనవరి 26 నాటికి ఏ రోడ్డుపైనా చెత్త కనిపించకూడదు. ప్రస్తుతం 26 ప్రాంతాల్లో స్వచ్ఛ రథాలు ఉన్నాయి. అవసరమైతే 100 రథాలు ఏర్పాటు చేసి పొడిచెత్త సేకరిస్తాం. మీరు ఇచ్చిన పొడిచెత్తకు డబ్బు కూడా ఇస్తాం. ఇంట్లో చెత్త ఊడ్చి రోడ్డుపై వేయడం మానుకోవాలి. అందరిలో సామాజిక స్పృహ రావాలి. రోడ్లు కూడా మనవే. అర్బన్ ప్రాంతాల్లో డోర్ టూ డోర్ చెత్త సేకరిస్తారు. ఇంట్లో చెత్తను మీరే కంపోస్ట్‌గా తయారు చేసుకోవచ్చు. పట్టణాల్లో 5 లక్షల ఇళ్లలో, గ్రామాల్లో 10 లక్షల ఇళ్లలో కంపోస్ట్ తయారు చేయాలనేది లక్ష్యం. వీలున్న ప్రతి ఒక్కరూ కిచెన్ గార్డెన్లు ఏర్పాటు చేసుకోవాలి. ఇంటిచుట్టూ స్థలం ఖాళీగా ఉన్నా ఎక్కడికో వెళ్లి కూరగాయలు కొంటున్నారు. కూరగాయలు ఇంట్లోనే పండించుకుంటే అందరికీ ఆరోగ్యం, డబ్బు ఆదా అవుతుంది. ఉత్తరాంధ్రలో సేకరించిన చెత్త నుంచి కరెంట్ ఉత్పత్తి చేస్తున్నారు. చెత్త నుంచి (తరువాయి 2వ పేజీలో)


పతాకం న్యూస్ — APTEL/25/A2082 — PATHAKAM NEWS TELEGU DAILY — తెలుగు దినపత్రిక

ధర్మం కోసం పోరాటం చేస్తున్నా.. అవినీతి, అక్రమాలను బయటకు తీస్తున్నా.. పతాకం న్యూస్‌కు సహకరించగలరు

సంవత్సరం చందా రూ. 2000

PATHAKAM NEWS
State Bank of India
A/c No: 44576280686
IFSC:SBIN00021297
DUVVADA BRANCH

పతాకం న్యూస్
APTEL/25/A2082
PATHAKAM NEWS TELEGU DAILY
తెలుగు దినపత్రిక

# సంపాదకీయం

## రాజ్యాంగం, గ్రామీణ జీవనాధారంపై దాడి

కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో తనకు ఉన్న మెజార్టీని అడ్డం పెట్టుకుని మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం బదులుగా కొత్త బిల్లును ప్రవేశపెట్టింది. ప్రతిపాదిత బిల్లు ఉపాధి హామీ చట్టం స్వభావాన్నే పూర్తిగా మార్చేస్తుంది. 'ఓట్ చోరీ' వలె ఇది 'హక్కుల చోరీ' మినహా మరొకటి కాదు. ఈ బిల్లు గ్రామీణ పేద కార్మికుల హక్కుల మీద ప్రత్యక్ష దాడిగా మాత్రమే పరిగణించరాదు. ఇది రాజ్యాంగ మౌలిక స్వభావం మీద మోడీ ప్రభుత్వం చేస్తున్న దాడిగా చూడాలి. అందుకే ఈ బిల్లును సంయుక్త పార్లమెంటరీ సంఘానికి (జె.పి.సి)పంపి తీరాలి. 'రాజ్యం తన ఆర్థికశక్తి, అభివృద్ధి లక్ష్యాల పరిమితుల్లో ఉపాధి హక్కును కల్పించేందుకు సమర్థవంతమైన చర్యలు చేపట్టాలి' అని మన రాజ్యాంగంలోకి 41వ అధికరణం నిర్దేశిస్తుంది. ఉపాధి హక్కు కల్పించాలా లేదా అన్న అంశంపై రాజ్యాంగ సభలో తీవ్ర భిన్నాభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి. సోషలిస్టు భావజాల ప్రభావంతో కొందరు పని హక్కును ప్రాథమిక హక్కుగా గుర్తించాలని పట్టు పడితే పెట్టుబడిదారీ లాబీ తీవ్రంగా వ్యతిరేకించింది. అంతిమంగా పని హక్కును ఆదేశిక సూత్రాల్లో పొందుపరిచారు. 'ఆదేశిక సూత్రాలను న్యాయపరంగా నిర్బంధంగా అమలు చెయ్యలేం. కాని చట్ట నిర్మాతలు ఆర్థిక ప్రజాస్వామ్యం నెలకొల్పడానికి తగిన సూచనాత్మక సాధనాలుగా వీటిని పరిగణనలోకి తీసుకోవాలి' అని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అభివర్ణించారు. సోషలిస్టు భావజాల ప్రతినిధి అయిన కె.టి.షా వీటిని 'పవిత్ర ఆకాంక్షలు'గా పేర్కొన్నారు. పెట్టుబడిదారీ అభివృద్ధి పంథాను చేపట్టిన ఈ కాలమంతా నిరుద్యోగం, పనిచేసే హక్కుల నిరాకరణ నిత్యజీవితానుభవంగా మారిన నేపథ్యంలో కె.టి.షా పలుకులు మనకు స్ఫురణకు వస్తాయి. ఐదున్నర దశాబ్దాల నాడు కష్టజీవులు చేసిన పోరాటం, నాటకీయంగా మలుపు తిరిగి రాజకీయ పరిణామాల నేపథ్యంలో ప్రభుత్వ విధానాలను ఆదేశిక సూత్రాలకు అనుగుణంగా, మరీ ముఖ్యంగా పని హక్కు విషయంలో మలుపు తీసుకున్నాయి. 2004 సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ కూటమి అయిన యు.పి.ఎ బిజెపిని ఓటమి పాల్జేసింది. కానీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చెయ్యడానికి తగినంత మెజార్టీ సాధించలేకపోయింది. దాంతో భారతదేశ చరిత్రలోనే తొలిసారిగా కమ్యూనిస్టు పార్టీల మద్దతు ఆధారంగా కేంద్రంలో ప్రభుత్వం ఏర్పడింది. ఈ ఎన్నికలలో సిపియం నాయకత్వంలో వామపక్ష పార్టీలు ఒక కూటమిగా తమదైన స్వంత ఎన్నికల ప్రణాళికతో స్వతంత్రంగా పోటీ చేసిన గణనీయమైన విజయాలు సాధించాయి. ఈ రాజకీయ సమీకరణాల మూలంగా మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఆచరణ సాధ్యమయ్యింది. ఈ బిల్లుకు తది రూపం ఇచ్చి 2005లో పార్లమెంటులో ఏకీగ్రవంగా ఆమోదం పొందడంలో వామపక్ష పార్టీలు కీలక పాత్ర పోషించాయి. ఈ చట్టం, పనిహక్కును పాక్షికంగా ప్రాథమిక హక్కుగా గుర్తించడానికి నిదర్శనం. జాతీయ వనరులను ఏదో ఒక వంతున కనీస వేతనాలతో కూడిన పని కల్పించడం 'రాజ్యం బాధ్యత' అని ఆమోదించడానికి తార్కాణం. ఈ చట్టం గ్రామీణ ప్రాంత కుటుంబాల్లో శారీరక శ్రమ చెయ్యడానికి సిద్ధపడిన వయోజనులందరికీ ఏటా 100 పనిదినాలు గ్యారంటీగా కల్పిస్తుంది. అలాగే ఈ చట్టం ఆధారంగా పని కల్పించమని అడిగే హక్కు గ్రామీణ ప్రాంత ప్రజలకు దక్కింది. ఇది అత్యంత ప్రజాస్వామిక అంశం. ఇంతకన్నా మెరుగైన సంపాదన లభిస్తే ఆ పనికి వెళ్ళొచ్చు. లేదంటే తిరిగి ఉపాధి హామీ పథకంలో పనికి రావచ్చు. ఈ చట్టం స్త్రీ, పురుషులు ఇద్దరికీ సమాన వేతనాలు గ్యారంటీ చేసింది. ఈ పథకం అమలుకు అయ్యే ఖర్చు మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వమే భరించాలి. రాష్ట్ర ప్రభుత్వాలు తమ వంతు ఆర్థిక బాధ్యతగా 10 శాతం నిధులు కేటాయించాలి. ఉపాధి హామీ పనులను ఆయా రాష్ట్రాల అవసరాలకు అనుగుణంగా రూపొందించుకోవచ్చు. పంచాయతీలు వాటి పాలనా పరిధి ప్రాంతాలకు తగిన ప్రాజెక్టులను రూపొందించుకునే హక్కు, బాధ్యతలను కలిగి ఉంటాయి. పెట్టుబడిదారీ ప్రపంచంలో పని కల్పించాలనే డిమాండు ఆధారంగా రూపొందించిన తొలి చట్టం ఇదే. నరేంద్ర మోడీ ప్రభుత్వం తెలుగుదేశం, జనతాదళ్ (యునైటెడ్) పార్టీల వంత పాటతో ఉపాధి హామీ చట్టంలోని కీలకాంశాలను నీరుగార్చే విధంగా కొత్త బిల్లును రూపొందించింది. ఇకపై ఉపాధి కల్పన డిమాండ్ ఆధారంగా కాకుండా కేంద్ర ప్రభుత్వం నిర్ణయించే 'ఆర్థిక కేటాయింపులకు' లోబడి ఉంటుంది. పరిమితిని మించి ఖర్చు చేస్తే అందుకు కేంద్రం బాధ్యత వహించదు. కేంద్రానికి ఒనగూడే పన్నుల ఆదాయంలో న్యాయమైన వాటాను చెల్లించకుండా ఇప్పటికే రాష్ట్రాల ఆర్థిక పరిస్థితిని సంక్షోభంలోకి నెట్టేశారు. ప్రతిపాదిత బిల్లులో ఉపాధి హామీ పనులకుగాను రాష్ట్ర ప్రభుత్వాలు తమ వాటాగా 40 శాతం ఖర్చు చెయ్యాలని నిర్దేశించడమంటే రాష్ట్రాల మీద మరింత ఆర్థిక భారం మోపడమే. ఈ బిల్లును పూర్తిగా కేంద్రీకరణ దృష్టితో రూపొందించారు. ప్రాజెక్టుల రూపకల్పన దగ్గర నుండి డిజిటల్ ఆడిట్ వరకూ సర్వం కేంద్ర ప్రభుత్వ నియంత్రణలోకి వెళ్తుంది. ఇది రాజ్యాంగంలో పొందుపరిచిన సమాఖ్యతత్వం మీద దాడి మినహా మరొకటి కాదు.

## ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన కార్పొరేషన్ చైర్మన్లు బత్తుల, పీలా



**అనకాపల్లి, పతాకం న్యూస్:** అనకాపల్లి జిల్లా పర్యటన భాగంగా స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమానికి శనివారం అనకాపల్లి నియోజకవర్గం కశింకోట మండలం తాళ్లపాలెం గ్రామానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్యబాబు మర్యాదపూర్వకంగా స్వాగతించి ఆహ్వానం పలికారు. అలాగే అనకాపల్లి జిల్లా కేంద్రంలో ఫ్లైఓవర్ సర్కిల్ వద్ద ఏర్పాటుచేసిన దివంగత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపేయి కాంస్య విగ్రహ ఆవిష్కరణకు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో చోడవరం నియోజకవర్గం ఎన్డిఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 87వ వార్డులో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



**గాజువాక, పతాకం న్యూస్:**గాజువాక నియోజకవర్గం 87వ వార్డ్ పరిధి ఈర్లవానిపాలెం ప్రాంగణంలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ ఆంధ్ర కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిధులుగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, స్థానిక వార్డ్ కార్పొరేటర్ బొండా జగన్నాథం (జగన్) పాల్గొన్నారు. ముఖ్య అతిదులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యంగా మరియు అభివృద్ధి పథంలో నడపాలన్న మంచి ఆలోచనలో భాగంగా శనివారం ఈర్లవానిపాలెం స్కూల్లో చెత్తాచెదారాన్ని తరలించామన్నారు. అనంతరం ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, చెత్తాచెదారాన్ని ప్రతిరోజు ఉదయాన్నే వచ్చే చెత్త బండికి అందించాలని మన పరిసరాలు శుభ్రంగా ఉంటే మనం ఆరోగ్యకరమైన జీవనాన్ని సాగించవొచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు విజయరామరాజు, బెల్లంకొండ రాజన్ రాజు, వర్రే రాంబాబు, బొడ్డేటి దేవుళ్ళు, ఆదినారాయణ, జీవీఎంసీ సానిటరీ సిబ్బంది సచివాలయం సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## సీఎంకి బెస్ట్ బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ఇండియా అవార్డు రావడం గర్వకారణం: కొణతాల




**అనకాపల్లి, పతాకం న్యూస్:** సీఎం కి బెస్ట్ బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ఇండియా అవార్డు రావడం రాష్ట్రానికి గర్వకారణమని ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ అన్నారు. శనివారం అనకాపల్లి జిల్లా అనకాపల్లి నియోజకవర్గం కశింకోట మండలం లోని తాళ్లపాలెం గ్రామం లో "స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర" కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తో కలసి మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం తో పాట రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న "ముస్తాబు" అను కార్యక్రమాన్ని తాళ్లపాలెం నుంచి మొదలు పెట్టినందుకు సీఎం కు ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి కి దేశవ్యాప్తంగా 'బెస్ట్ బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ఇండియా' అనే అవార్డు ఎకనామిక్ టైమ్స్ వాళ్ళు ఇవ్వడం మన రాష్ట్రానికి ఎంతో గర్వకారంగా ఉందని ఇటువంటి కీర్తిని మన ఆంధ్ర రాష్ట్రానికి తీసుకువచ్చినందుకు అభినందన తెలిపారు. ప్రధానమంత్రి ఎప్పుడు డబుల్ ఇంజన్ సర్కార్ అనేవారిని, కానీ మన రాష్ట్రంలో ట్రిపుల్ ఇంజన్ సర్కార్ నడుస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి పరిపాలన దక్షతతో వారి సీనియార్టీతో అతి చాకచక్యంగా ఒకటిన్నర సంవత్సరాలలో 20 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు తీసుకొచ్చారంటే అది సామాన్య విషయం కాదని, 5 సంవత్సరాల్లో 4 లక్షల ఉద్యోగాల కల్పిస్తామని మాటిచ్చారు కానీ ఈ 1.6 సంవత్సరం కాలంలోనే 4 లక్షల ఉద్యోగాలు కల్పించే కార్యక్రమాలు చేశారని, ఉత్తరాంధ్రను అభివృద్ధి పరచాలని లక్ష్యంతో విశాఖ, అనకాపల్లి జిల్లాలను ఈ రాష్ట్రానికి మంచి గ్రోత్ ఇంజిన్ గా అభివృద్ధి పరచడమే లక్ష్యంగా, ధ్యేయంగా మన ముఖ్యమంత్రి ఐటీ పరిశ్రమతో 1.30 వేల కోట్ల రూపాయలతో పెట్టుబడులు తీసుకొచ్చారని, అందుకు ఉత్తరాంధ్ర ప్రజల తరపున రాష్ట్ర ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు సభాముఖంగా తెలియజేస్తూ ముఖ్యమంత్రి ని సత్కరించి గౌరవించారు.

## అనకాపల్లిలో 'ముస్తాబు' కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఎం చంద్రబాబు





**అనకాపల్లి, పతాకం న్యూస్:** చిన్న చిన్న ఆలోచనలు ఒక్కోసారి అభివృద్ధికి, గొప్ప మార్పులకు బాటలు వేస్తాయని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. కొన్ని ఆలోచనలు సమాజంలో విప్లవాత్మక మార్పులు తెస్తాయని, 'ముస్తాబు' అలాంటి కార్యక్రమమేనని తెలిపారు. విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రత, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందించే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ముస్తాబు' కార్యక్రమాన్ని ఆయన శనివారం లాంఛనంగా ప్రారంభించారు. అనకాపల్లి జిల్లా కశింకోట మండలం తాళ్లపాలెంలోని సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన 'ముస్తాబు కార్నర్'ను సీఎం పరిశీలించి, విద్యార్థినులతో ఆప్యాయంగా ముచ్చటించారు. ఈ కార్యక్రమం నేటి నుంచే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో అమలు కానుందని చంద్రబాబు ప్రకటించారు. పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఆలోచనతో రూపుదిద్దుకున్న ఈ కార్యక్రమాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఒక అధికారి చొరవతో మొదలైన మంచి పనిని రాష్ట్రమంతటా అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "విద్యార్థుల్లో వ్యక్తిగత శుభ్రత, ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం పెంచడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం. పాఠశాలకు చక్కటి యూనిఫాంతో, పరిశుభ్రంగా రావాలి. చక్కగా తల దువ్వుకోవడం, భోజనానికి ముందు శుభ్రంగా చేతులు కడుక్కోవడం వంటి మంచి అలవాట్ల వల్ల ఆరోగ్యంగా ఉంటారు. ఈ ముస్తాబు కార్యక్రమానికి అదనంగా డబ్బులు ఖర్చు చేయాల్సిన అవసరం లేదు. దీనివల్ల విద్యార్థుల్లో చదువుపై శ్రద్ధ పెరగడమే కాకుండా, నాయకత్వ లక్షణాలు కూడా అలవడతాయి" అని వివరించారు. రాష్ట్రంలోని 75 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రభుత్వ బాధ్యత అని చంద్రబాబు స్పష్టం చేశారు. "మీరంతా రాష్ట్రానికి గొప్ప ఆస్తి. అందుకే అమ్మకు వందనం ద్వారా ఆర్థిక సాయం, నాణ్యమైన పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, పౌష్టికాహారంతో కూడిన భోజనం అందిస్తున్నాం. జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరాలంటే చిన్నతనం నుంచే కృషి చేయాలి. విద్యార్థులంతా నాలెడ్జ్ ఎకానమీలో భాగం కావాలి" అని ఆకాంక్షించారు. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా 75 లక్షల మంది విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తామని సీఎం ప్రకటించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ విద్యారంగంలో వినూత్న సంస్కరణలు తీసుకొస్తున్నారని, విద్యార్థుల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు మంత్రులందరూ కృషి చేస్తున్నారని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లాకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ చట్టం రద్దుకు కేంద్రం కుట్రలు




**అరకులోయ, పతాకం న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంను రద్దు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తోందని ఆదివాసీ గిరిజన సంఘం ఆరోపించింది. కొత్తగా తీసుకొచ్చిన ఉపాధి హామీ చట్టం సవరణ బిల్లు అమలైతే ఆదివాసీలు, గ్రామీణ కూలీలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ ఆందోళన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని శరభగుడలో ఆదివాసీ గిరిజన సంఘం మండల ఉపాధ్యక్షులు కిల్లో జగన్నాథం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పొద్దు బాలదేవ్ మాట్లాడుతూ కొత్త బిల్లులో 'హామీ' అనే పదాన్నే తొలగించడం ద్వారా చట్టాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. ఈ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ ఆదివాసీలు, ఉపాధి హామీ కార్మికులతో కలిసి పోరాటాలు ఉధృతం చేస్తామని పొద్దు బాలదేవ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం మండల ఉపాధ్యక్షులు టి. హరి, సహదేవ్, ప్రసాద్, గోపి, రాము, బిదేసి, నిల్లో, పరశురాం, నీలాంబర్, దొన్ను, మహేష్, మోహన్, చంప, కొండమ్మ, కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## చెత్త కనిపించకూడదు: చంద్రబాబు

(మొదటిపేజీ తరువాయి)

కరెంట్ ఉత్పత్తి చేసే మరో 6 ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నాం. మార్చి నాటికి గోబర్ యూనిట్లు పూర్తి చేస్తాం" అని చంద్రబాబు పిలుపునిచ్చారు. "అక్టోబరు 2 తర్వాత రాష్ట్రంలో ఎక్కడా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కనిపించకూడదు. ఎలక్ట్రానిక్ వ్యర్థాల పునర్వినియోగం దిశగా చర్యలు చేపట్టాం. గ్రామాల్లో కూడా ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి ఉండాల్సిందే. ఏం పని చేశామో మాకు మేమే బేరీజు వేసుకుంటున్నాం. కలెక్టర్లు, ఎస్పీల పనితీరునూ బేరీజు వేస్తున్నాం. రాష్ట్రాన్ని బాగు చేసుకోవాల్సిన బాధ్యత మనదే. మేం వచ్చాక అనకాపల్లి జిల్లాను శరవేగంగా అభివృద్ధి చేస్తున్నాం. జిల్లాకు 46 పరిశ్రమలు వస్తున్నాయి. రాంబిల్లి, పూడి, నక్కపల్లి, మాకవరపాలెంలో పరిశ్రమలు వస్తున్నాయి. కోడూరు, పరవాడ, అచ్యుతాపురంలో పరిశ్రమలు వస్తున్నాయి. అరకు కాఫీకి ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చాం" అని చంద్రబాబు తెలిపారు. "కిలో అరకు కాఫీ రూ.10 వేల ధర పలికింది. ఆన్‌లైన్‌లో పెట్టిన అరకు కాఫీని రెండు గంటల్లోనే కొనేశారు. ఇప్పుడు ప్రజలంతా పంచదార మానేసి, బెల్లం వాడుతున్నారు. ప్రతిచోటా బెల్లం, దాని ఉత్పత్తుల వినియోగం బాగా పెరిగింది. అనకాపల్లి జిల్లా రైతులు ఆర్గానిక్ బెల్లం తయారు చేయాలి. ఆర్గానిక్ బెల్లాన్ని ఇతర దేశాలకు ఎగుమతి చేయవచ్చు. ఇప్పుడు ప్రపంచమంతా విశాఖ వైపు చూస్తోంది. విశాఖకు డేటా సెంటర్లు, నాలెడ్జ్ సెంటర్లు వస్తున్నాయి. అలాగే స్టీల్ సిటీ, అల్యూమినియం సిటీ వస్తున్నాయన్నారు.

# విశాఖ పోలీసులకు ప్రతిష్ఠాత్మక 'ఏబీసీడీ' అవార్డు



**విశాఖపట్నం, పతాకం న్యూస్:** ఇన్స్టెంట్ లోన్ యాప్ వేధింపులతో ప్రాణాలు కోల్పోయిన బాధితుడి కేసులో అంతర్రాష్ట్ర ముఠా గుట్టురట్టు చేసిన విశాఖపట్నం నగర పోలీసులు ప్రతిష్టాత్మక ఏబిసిడి (అవార్డు ఫర్ బెస్ట్ క్రైమ్ డిటెక్షన్) పురస్కారాన్ని దక్కించుకున్నారు. 2025 మూడవ త్రైమాసికానికి గాను రాష్ట్రస్థాయిలో త ృతీయ బహుమతిని నగర పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి విజయవాడలో ఏపీ డీజీపీ చేతుల మీదుగా అందుకున్నారు. మహారాణిపేటకు చెందిన ఒక వ్యక్తి కేవలం రూ. 2,000 లోన్ తీసుకుని తిరిగి చెల్లించినప్పటికీ, నిర్వాహకులు మారిఫేగ్ ఫోటోలతో వేధించడంతో మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నారు. ఈ ఘటనపై సీపీ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ పోలీసులు లోతైన దర్యాప్తు చేపట్టారు. సాంకేతిక పరిజ్ఞానంతో విశ్లేషించగా, ఈ వేధింపులు పాకిస్థాన్ నుంచి జరుగుతున్నాయని, నిధుల మళ్లింపు చైనీస్ నేరగాళ్ల కనుసన్నల్లో సాగుతోందని వెల్లడైంది. ఈ కేసులో పోలీసులు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో దాడులు నిర్వహించి 19 మంది ముద్దాయిలను అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద ఉన్న సుమారు రూ. 59 లక్షల క్రిప్టో కరెన్సీని రాష్ట్రంలోనే తొలిసారిగా అత్యాధునిక సాంకేతిక ' హార్డ్‌వేర్ వాలెట్ ద్వారా జప్తు చేశారు. సీజ్ చేసిన ఈ మొత్తాన్ని ఇండియన్ కరెన్సీలోకి మార్చి, న్యాయ ప్రక్రియ ద్వారా బాధితులకు రిఫండ్ చేయడం విశేషం. సుమారు 132 బ్యాంక్ ఖాతాల ద్వారా రూ. 200 కోట్ల మేర జరిగిన అక్రమ లావాదేవీలను పోలీసులు గుర్తించారు. క్లిష్టమైన ఈ కేసును ఛేదించడంలో అదుతే ప్రతిభ కనబరిచిన సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్లు కె. భవాని ప్రసాద్, బి.ఎం.డి. ప్రసాద్, సబ్ ఇన్స్పెక్టర్ ఈ. మహేశ్వరరావు, కానిస్టేబుళ్లు టి. సన్యాసినాయుడు , బి. చంద్రశేఖర్ లను డీజీపీ అభినందించారు. అత్యాధునిక సాంకేతికతను వాడుతూ బాధితులకు ఆర్థికంగా ఉపశమనం కలిగించడంలో విశాఖ పోలీసులు చూపిన చొరవ ఇతర విభాగాలకు ఆదర్శంగా నిలిచింది.

## సరకు రవాణాలో దూసుకుపోతున్న ఆర్టీసీ




**విశాఖపట్నం, పతాకం న్యూస్:** సరకు రవాణాలో ఆర్టీసీ దూసుకుపోతోంది. ఆదాయం పెంచుకునేందుకు 2016లో ప్రారంభించిన లాజిస్టిక్స్ సేవలను విస్త ృత పరుచుకుంటూ ముందుకువెళుతోంది. అదే స్థాయిలో ఆదాయాన్ని సమకూర్చు కుంటుంది. ప్రయాణికుల రవాణా ద్వారా వచ్చే ఆదాయం సంస్థ నిర్వహణకు సరిపోకపోవడంతో ప్రత్యామ్నాయంగా ఈ లాజిస్టిక్స్ విభాగాన్ని ప్రారంభించింది. అవే బస్సులు, అదే సిబ్బందిని వినియోగించుకుంటూ అదనపు ఆదాయాన్ని ఆర్జిస్తోంది. ఉమ్మడి విశాఖ జిల్లాకు సంబంధించి లాజిస్టిక్స్ విభాగంలో2016-17లో రూ.2.2 కోట్లు, 2017-18లో రూ.4.83 కోట్లు, 2018-19లో రూ.6.77 కోట్లు, 2019-20లో రూ.6.28 కోట్లు, 2020-21లో రూ.7.76 కోట్లు 2021-22లో రూ.7.9 కోట్లు 2022-23లో రూ.7.8 కోట్లు ఆదాయం సాధించింది. 2023-24లో 6,45,000 పార్శిల్స్ రవాణా చేసి రూ.12.71 కోట్లు, 2024-25లో 7,34,636 పార్శిల్స్ రవాణా చేసి రూ.14.48 కోట్లు ఆర్జించింది. 2025-26లో ఇప్పటివరకూ 8,24,482 పార్శిల్స్ రవాణా చేసి రూ.16.18 కోట్లు ఆదాయం వచ్చింది. పాక్షికంగా అమలులో ఉన్న ఆర్టీసీ లాజిస్టిక్స్ డోర్ డెలివరీ సేవలను వినియోగదారులకు మరింత చేరువ చేసేందుకు ఆర్టీసీ ఉమ్మడి విశాఖ రీజియన్ యాజమాన్యం యాక్షన్ ప్లాన్ రూపొందించింది. రాష్ట్రంతో పాటు పొరుగు రాష్ట్రాల్లో ఉన్న లాజిస్టిక్స్ కేంద్రాల ద్వారా గరిష'ంగా 48 గంటల్లోనే పార్శిల్ డోర్ డెలివరీ చేసేందుకు సంసిద్ధులమవ్వాలని, ప్రతి ఉద్యోగిని ఇందులో భాగస్వామి కావాలని రీజనల్ మేనేజర్ ఇప్పటికే అన్ని డిపోల అధికారులకు ఆదేశాలు జారీచేశారు.ొర్నూలు, అదోని, ఆళ్లగడ్డ, ఆత్మకూరు, డోన్, నంద్యాల, గుంటూరు, నరసరావుపేట, పిడుగురాళ్ల, చీరాల, పొన్నూరు, రేపల్లె, తెనాలి, వినుకొండ, బాపట్ల, చిలకలూరిపేట, అనంతపురం, ధర్మవరం, గుత్తి, గుంతకల్, హిందూపూర్, కదిరి, రాయదుర్గం, తాడిపర్తి, విజయవాడ, ఆటోనగర్, అవనిగడ్డ, గుడివాడ, జగ్గయ్యపేట, మచిలీపట్నం, నూజివీడు, హనుమాన్‌జంక్షన్, ఏలూరు, భీమవరం, కడప, బద్వేల్, జమ్మలమడుగు, మైదుకూరు, ప్రొద్దుటూరు, పులివెందుల, రాజంపేట, రాయచోటి, బంగారెడ్డిగూడెం, కొవ్వూరు, పాలకొల్లు, నిడదవోలు, తాడేపల్లిగూడెం, తణుకు, రాజమండ్రి, అమలాపురం, కాకినాడ, రామచంద్రపూరం, చిత్తూరు, మదనపల్లె, పుత్తూరు, తిరుపతి, కుప్పం, పలమనేరు, సీలేరు, శ్రీకాళహస్తి, రావులపాలెం, రాజోలు, తుని, అన్నవరం, విశాఖపట్నం, అనకాపల్లి, మద్దిలపాలెం, నర్సీపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, ఒంగోలు, కందుకూరు, మార్కాపురం, అద్దంకి, గిద్దలూరు, కనిగిరి, పొదిలి, నెల్లూరు, కావలి, వెంకటగిరి, పలాస, నరసన్నపేట, పాలకొండ, సాలూరు కేంద్రాలుగా పార్శిల్ బుకింగ్, డెలివరీ, డోర్ డెలివరీ సేవలందిస్తున్నారు.

## "అరకులోయ"లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం




**అరకులోయ, పతాకం న్యూస్:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, అరకువ్యాలీలో కళాశాల స్వచ్ఛత కమిటీ మరియు జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో డైరెక్టరేట్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ ఉత్త ర్వుల మేరకు స్వచ్ఛ ఆంధ్ర కార్య క్రమంలో భాగంగా ప్రత్యేక అవగా హన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. భరత్ కుమార్ నాయుడు అధ్యక్షత వహించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డిసెంబర్ నెలకు నిర్దేశించిన అంశం "ఆపర్చునిటీస్ ఇన్ ఎన్విరాన్మెంట్" (పర్యావరణ రంగంలో అవకాశాలు)పై ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో మాట్లాడిన ప్రిన్సిపల్ డాక్టర్ భరత్ కుమార్ నాయుడు పర్యావరణ రంగంలో ఉన్న వివిధ ఉద్యోగ అవకాశాలను వివరించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు పి. నాగబాబు, వై. విజయలక్ష్మి, ఎం. అనిత కుమారి మాట్లాడుతూ గ్రీన్ జాబ్స్, ఎకో-టూరిజం వంటి అనేక రంగాల్లో విస్తృత అవకాశాలు ఉన్నాయని తెలిపారు. పర్యావరణంలో పనిచేయడం కేవలం ఉద్యోగం మాత్రమే కాదని, భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన ప్రపంచాన్ని అందించడంలో భాగస్వామ్యం కావడమని ఉద్ఘాటించారు. కళాశాల బోటనీ అధ్యాపకులు బి. లచ్చన్న అందరితో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. తరువాత ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కళాశాల పరిసర ప్రాంగణాలను పరిశుభ్రం చేశారు.

## వైయస్సార్సీపి అధినేత జగన్‌ను కలిసిన ఏపీ యూత్ వైఎస్ఆర్ సీపీ జనరల్ సెక్రెటరీ దొడ్డి కిరణ్



**పెందుర్తి, పతాకం న్యూస్:** అధినేత జగన్ కలిసిన దొడ్డి కిరణ్ విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో పార్టీని ప్రతిష్ట చేయాలని దొడ్డి కిరణ్‌కు అదేశాలు జారీ చేసినట్టు తెలుస్తూ ఉంది, దొడ్డి కిరణ్ అధినేత జగన్ తో మాట్లాడుతూ టిడిపి పార్టీ ఆగడాలు ఎక్కువవుతున్నాయని, లేనిపోని కేసులు పెట్టి ఎఫ్ఐఆర్ వేస్తున్నారని మాజీ సీఎం జగన్ కి వినిపించుకున్నారు అంట.కిరణ్ ఏన్ని కేసులు పెట్టుకుంటే పెట్టుకో మను.. మనం అధికారంలోకి వచ్చాక..మన విధానాలు ఏంటో చూపిద్దామని జగన్ భరోసా ఇచ్చారంట.

## జాతీయ కుంగ్‌ఫు టోర్నమెంట్‌లో అరకు విద్యార్థులు బంగారు పతకాలతో అదరగొట్టారు!



**అరకులోయ, పతాకం న్యూస్:** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా చిలకలూరిపేట పట్టణంలోని స్థానిక సింగ్ ఫంక్షన్ హాల్‌లో న్యూ షావోలిన్ కుంగ్‌ఫు అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన 8వ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మెమోరియల్ జాతీయస్థాయి కుంగ్‌ఫు & కరాటే టోర్నమెంట్ అట్టహాసంగా జరిగి విజయవంత మైంది.ఈ నెల 14వ తేదీన నాలుగు రాష్ట్రాల నుంచి 1200 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్న ఈ టోర్నమెంట్‌ను అకాడమీ నిర్వాహకులు బత్తుల విక్రమ్, ఎడ్ల సురేష్ నేత ృత్వంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గౌరవ అధ్యక్షులు మద్దుల వెంకట కోటయ్య, కోటా పూర్ణచంద్రరావు, గట్టినేని సాయి, స్వాతి గ్రానైట్స్ అధినేత తుమ్మల బెనర్జీ, కాళిదాసు, ప్రముఖ అడ్వకేట్ దాసరి చిట్టిబాబు, లీగల్ అడ్వైజర్ నల్లపు కోటేశ్వరరావు, ఉష స్టేట్ సెక్రెటరీ బండి నరసింహారావు, కొమ్మినేని శ్యాంబాబు తదితరులు హాజరయ్యారు.అతిథులు ముందుగా బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మద్దుల వెంకట కోటయ్య మాట్లాడుతూ, గత ఎనిమిదేళ్లుగా ఈ జాతీయస్థాయి టోర్నమెంట్‌లు నిర్వహిస్తూ చిలకలూరిపేట పేరును దేశవ్యాప్తంగా నిలిపినందుకు అకాడమీని అభినందించారు. కోటా పూర్ణచంద్రరావు, తుమ్మల బెనర్జీలు కూడా మాస్టర్లు, తల్లిదండ్రులను ప్రశంసించారు.ఈ టోర్నమెంట్‌లో అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు వ్యాలీ అకాడమీ మాస్టర్ కిల్లో అప్పారావు నేత ృత్వంలో పాల్గొన్న విద్యార్థులు కటా విభాగంలో సబ్ జూనియర్, జూనియర్ వర్గాల్లో బంగారు పతకాలు సాధించి అదుతే ప్రదర్శన కనబరిచారు. వారి విజయాన్ని పురస్కరించుకుని స్థానిక డోజోలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. మాస్టర్ కె. అప్పారావు మాట్లాడుతూ, స్థానిక పెద్దలు, తల్లిదండ్రుల సహకారంతో ఉదయం 6 నుంచి 7 గంటల వరకు మార్షల్ ఆర్ట్స్ శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు. ముఖ్యంగా ఆడపిల్లలకు సెల్ఫ్ డిఫెన్స్, ఆత్మస్థైర్యం, ఫిట్‌నెస్ కోసం ఈ శిక్షణ ఉపయోగపడుతుందని, అకాడమీ ఫౌండర్ మాస్టర్ బత్తుల విక్రమ్‌కు క ృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. టోర్నమెంట్ పర్యవేక్షణలో బోడ వెంకట్ తదితర మాస్టర్లు సహకరించారు.

## క్రీడా పోటీలు ప్రారంభం



**చోడవరం, పతాకం న్యూస్:** కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడల శాఖ,విశాఖ ఉమ్మడి జిల్లా, చోడవరం: మై భారత్‌లో భాగంగా డిప్యూటీ డైరెక్టర్ మహేష్ ఆధ్వర్యంలో ఉషో దయ కళాశాలలో యువకులకు వేర్వేరు క్రీడా పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిధి గా ఆచార్య ముద్రు ముత్యాల నాయుడు, గౌరవ అతిథులుగా ఆర్క్ ప్రసాద్, దేముడు మాస్టారు,వాసు ప్రభుత్వ డిగ్రీ కళాశాల పి.డి, దొరబాబు వైస్ ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

## ఎలమంచిలిలో రేయింబవళ్లు కోతులు స్వైరవిహారం



**ఎలమంచిలి, పతాకం న్యూస్:** పట్టణ ప్రజలకు రాత్రింబవళ్లు వానర దండు చుక్కలు చూపిస్తున్నాయి. ఏ వీధిలో చూసినా కోతులు గుంపులు గుంపులుగా సంచరిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. ఈ సమస్య నిన్న, మొన్నటిది కాదు. సుమారు పదేళ్ల క్రితం నుంచి పట్టణ వాసులు కోతుల బెడదను ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళుతున్నప్పటికీ తీవ్రంగా పరిగణించడంలేదు. కోతల బెడదను నివారిస్తామని చెబుతున్నారే తప్ప అమలు చేయడంలేదు. ఎలమంచిలి పట్టణంలో ఇటీవల కాలంలో కోతుల సంతతి విపరీతంగా పెరిగిపోయింది. గుంపులుగా వీధుల్లో సంచరిస్తూ ఇళ్లల్లోకి చొరబడుతున్నాయి. కొబ్బరి, మామిడి, జామ, ఉసిరి, మునగ, తదితర చెట్టపైకి ఎక్కి పండ్లు, కాయలను తెంపేస్తున్నాయి. కుండీల్లో పూల మొక్కలను పీకేస్తున్నాయి. ఆవరణల్లో, మేడపైన ఆరబెట్టిన ఆహార పదార్థాలను పాడుచేస్తున్నాయి. ఒకవేళ ఎవరైనా అడ్డుకుంటే.. మూకుమ్మడిగా దాడి చేసి భయపెడుతున్నాయి. ఒంటరిగా వుంటే.. దాడి చేసి కరుస్తున్నాయి. కోతుల బెడద కొత్తపేట, మిలట్రీకాలనీ, రామ్‌నగర్, ఏఎస్ఆర్ కాలనీ, నాగేంద్రకాలనీ, ఆర్టీసీ బస్టాండ్ జంక్షన్, రైల్వే స్టేషన్ రోడ్డు, గాంధీనగర్ ప్రాంతాల్లో అధికంగా వుంది. కోతులు వీధుల్లో గుంపులుగా సంచరిస్తుండడంతో పాఠశాలలకు వెళ్లే చిన్నారులు భయపడుతున్నారు. కోతుల సమస్యను గతంలో పలుమార్లు అధికారులు, ప్రజాప్రతినిధుల ద ృష్టికి తీసుకెళ్లారు. సుమారు పదేళ్ల క్రితం మునిసిపల్ అధికారులు కోతులను పట్టించే కార్యక్రమం చేపట్టారు. తరువాత ఒకటి, రెండేళ్ల వరకు కోతుల జాడ లేదు. ఆ తరువాత ఒక్కొక్కటిగా కోతుల రాక మొదలైంది. ఇప్పుడు పట్టణంలో వందల సంఖ్యలో కోతులు సంచరిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. వీటిని పట్టుకుని అటవీ ప్రాంతాలకు తరలించాలని మునిసిపల్ అధికారులను కోరుతున్నారు.

## గొలుగొండలో టీడీపీ నాయకుల మూకుమ్మడి రాజీనామా వార్తలు అవాస్తవం



**గొలుగొండ, పతాకం న్యూస్:** గొలుగొండ మండలంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మూకుమ్మడిగా రాజీనామా చేసినట్లు కొంతమంది పత్రికలు, ఎలక్ట్రానిక్ మరియు ప్రింట్ మీడియాల్లో వచ్చిన వార్తలు పూర్తిగా అవాస్తవమని టీడీపీ నాయకులు స్పష్టం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గొలుగొండ గ్రామం నుంచి ఎలాంటి మూకుమ్మడి రాజీనామాలు జరగలేదని తెలిపారు. మండల పార్టీ పెద్దలైన మాజీ ఎంపీపీ అడిగర్ల నాని బాబు,మండల పార్టీ అధ్యక్షులు చిటికెల తారక వేణుగోపాల్,పీఎస్ఎస్ అధ్యక్షులు చిటికల సాంబమూర్తి,చోద్యం సర్పంచ్ ఆదుపు రెడ్డి గోపాలక ృష్ణ ఆదేశాల మేరకే తాము పనిచేస్తున్నామని పేర్కొన్నారు. పార్టీకి వ్యతిరేకంగా ఎలాంటి కార్యక్రమాలు ఇప్పటివరకు చేయలేదని స్పష్టం చేశారు. పంచాయతీ విభజనలో భాగంగా గొలుగొండ గ్రామపంచాయతీలో ఏర్పడిన పరిస్థితులను స్పీకర్‌ను కలిసి వివరించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పుల్లేటికుర్తి రమేష్,గొలుగొండ మాజీ సర్పంచ్ పారెపల్లి నాగేశ్వరరావు,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు భూపతి లోవరాజు,మండల తెలుగు యువత ఉపాధ్యక్షులు గండేపల్లి రాము,కుందేటి పట్టాలు తదితరులు పాల్గొన్నారు.

## పొట్టిదొరపాలెంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**బుచ్చయ్యపేట, పతాకం న్యూస్:** చోడవరం ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్. రాజు, విశాఖ డైరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ ఆదేశాల మేరకు, పొట్టి దొరపాలెం గ్రామంలో కో-ఆపరేటివ్ సొసైటీ పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు వీరోధి సత్తిబాబు, డైరెక్టర్లు మండపాక బాబురావు, తాడి అప్పారావు, గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు, రైతులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందరరేగా అధ్యక్షులు వీరోధి సత్తిబాబు మాట్లాడుతూ పొట్టిదొరపాలెం, గంటి కొర్లం, కోమల్లపూడి, కొండెంపూడి గ్రామాలకు చెందిన రైతులు ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ మద్దతుతో రైతులకు న్యాయమైన ధర లభించేలా ఈ కేంద్రం ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సుపరిపాలనకు మార్గదర్శి వాజపేయి



**అరసవల్లి, పతాకం న్యూస్:** 'దేశంలో సుపరిపాలనకు మార్గనిర్దేశం చేసిన వ్యక్తి దివంగత నేత అటల్ బిహారీ వాజపేయి. ఆయన విధానాలే దేశాభివృద్ధికి పునాది వేశాయ'ని రాష్ట్రమంత్రులు అచ్చెన్నాయుడు, సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాల సందర్భంగా శ్రీకాకుళంలో సూర్యమహల్ జంక్షన్ వద్ద వాజ్‌పేయి విగ్రహాన్ని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌తో కలిసి మంత్రులు ఆవిష్కరించారు. వాజ్‌పేయి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందరరేగా మంత్రులు మాట్లాడుతూ నేటి ఆధునిక భారతదేశ పురోగతికి బలమైన పునాదులు వేసిన వ్యక్తి వాజపేయి అని కొనియాడారు. 'నీతి, నిజాయితీ, దేశభక్తియుత సేవలతో ఆయన రాజకీయ నాయకులకు, దేశ యువతకు వాజపేయి ఆదర్శంగా నిలిచారు. 25 ఏళ్ల క్రితమే పీపీపీ విధానంలో స్వర్ణచతుర్భుజి పేరుతో దేశవ్యాప్తంగా హైవేలను, రహదారులను, గ్రామాలకు అనుసంధానం చేస్తూ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. దేశ అభివృద్ధిలో నేడు అది ఎంతో ప్రముఖ పాత్ర వహించింది. రెండున్నర దశాబ్దాల క్రితం పీపీపీ విధానంలో రోడ్లు, విమానాశ్రయాలు, పోర్టులు, హైవేల నిర్మాణం ప్రారంభించారు. నేడు మౌలిక వసతుల కల్పనతో దేశం, రాష్ట్రాలు ఎంతో పురోగతి సాధించాయి. ఆరోజు నిర్మించిన రోడ్ల కారణంగానే నేడు కొద్ది గంటల్లోనే మనం విశాఖపట్నం నుంచి ఇచ్ఛాపురం వరకు సజావుగా ప్రయాణించగలుగుతున్నామ'ని మంత్రులు తెలిపారు.

## జనవరి 8 నుంచి ఆర్టీసీ ప్రత్యేక బస్సులు



**విజయనగరం, పతాకం న్యూస్:** సంక్రాంతి పండుగకు ఆర్టీసీ సన్నద్ధమౌతున్నది. ఇప్పటికే ప్రణాళిక సిద్ధం చేసింది. దూర ప్రాంతాలకు సైతం బస్సులు నడపడం ద్వారా విజయనగరం, ఎస్.కోట డిపోలకు ఎక్కువ ఆదాయం వచ్చేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. దూర ప్రాంతాలకు వెళ్లే బస్సులకు ఆన్‌లైన్ సౌకర్యాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నారు. విజయనగరం, ఎస్.కోట డిపోల నుంచి విశాఖపట్టణం, రాజమహేంద్రవరం, విజయవాడ, తెలంగాణలోని హైదరాబాదు ప్రాంతాలకు బస్సులు నడిపేందుకు నిర్ణయించారు. ఈ ప్రత్యేక బస్సులు జనవరి 8 నుంచి 14 వరకూ, అదే విధంగా సంక్రాంతి పండుగ అనంతరం జనవరి 16 నుంచి 20 వరకూ నడుస్తాయి. దాదాపు 283 బస్సులు నడపనున్నారు. ఈ బస్సులకు సంబంధించి టిక్కెట్ల ధరలను కూడా నిర?యించారు. విజయనగరం నుంచి విజయవాడ సూపర్ లగ్జరీ 780-00 అల్ట్రా డీలక్స్ 750-00 అలాగే రాజమహేంద్రవరానికి సూపర్‌లగ్జరీ 490-00, ఆల్ట్రా డీలక్స్ 470-00, భీమవరం సూపర్ లగ్జరీ 650-00, ఆల్ట్రా డీలక్స్ 610-00, కాకినాడకు సూపర్ లగ్జరీ 420-00, ఆల్ట్రా డీలక్స్ 405-00, రావులపాలెం సూపర్ లగ్జరీ 530-00, ఆల్ట్రా డీలక్స్ 505-00 కాగా సాధారణ బస్సుల్లో సాధారణ టిక్కెట్ ధరలనే సంక్రాంతి పండుగలో కూడా అమలులో ఉంటాయి. సంక్రాంతి పండుగకు సంబంధించి గత ఏడాది జనవరి 8 నుంచి 14 వరకూ, అదే విధంగా జనవరి 16 నుంచి 20 మధ్య నడిపిన బస్సుల ద్వారా విజయనగరం, ఎస్‌కోట డిపోలకు రూ.61 లక్షల ఆదాయం రాగా ఈ ఏడాది ఆక్యుపెన్సీ రేటు తగ్గే అవకాశం ఉంది. గత ఏడాది కంటే ఈ ఏడాది బస్సుల సంఖ్య పెంచినప్పటికీ స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించారు. ఈ ప్రభావం ఆదాయం, ఆక్యుపెన్సీ రేటుపై పడనుందన్న ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు.

## పల్స్ పోలియోపై అవగాహన ర్యాలీ




**రాజవొమ్మంగి, పతాకం న్యూస్:** రాజవొమ్మంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో శనివారం డాక్టర్ సుష్మా ఆధ్వర్యంలో పల్స్ పోలియో అవగా హన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి మొదలయ్యి ఎంపీడీవో ఆఫీస్ మీదుగా పోలీస్ స్టేషన్, హై స్కూల్, కొంగరవీధి, గాంధీబొమ్మ సెంటర్, శివాలయం వీధి, నగర పురవీదులలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మెయిన్ రోడ్ అల్లూరి జంక్షన్ వద్ద మానవ హారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సుష్మా మాట్లాడుతూ జీరో నుండి అయిదు సంవత్సరాల పిల్లలందరికి పోలియో చుక్కలు తప్పని సరిగా వేయించాలని, పోలియో మహమ్మారిని పూర్తిగా నిర్ములిద్దామని, నిండు జీవితానికి రెండు చుక్కలు వేయించాలని, పోలియో రహిత భారత్ - మనందరి లక్ష్యమని, చిన్నారుల భవిష్యత్తు మనందరి బాధ్యతని తెలుపటం జరిగింది. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ పద్మావతి, ఎస్ యు ఓ చీడిపల్లి ప్రసాద్, హెచ్ ఎస్ శ్రీధర్, హెచ్. వి అప్పలనర్స, ఎంఎల్ హెచ్పి లు లక్ష్మాన్, దేవి, రామారావు. ల్యాబ్ టెక్నీషియన్ నాగేశ్వరరెడ్డి, సత్యనారాయణ, ఫార్మసిస్ట్ అప్పలరాజు, అర్జున్ లు, హెల్త్ అసిస్టెంట్ లు ముర్రం రాజుబాబు, అధికారి సత్యనారాయణ, చింతల నానీబాబు, లక్ష్మయ్య, ఆశా వర్కర్స్, ఎం ఎన్ ఓ గోపి, మరియు గిరిజన ఆశ్రమ హైస్కూల్ పిల్లలు, టీచర్స్ పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో 'ముస్తాబు'కార్యక్రమం




**రాజవొమ్మంగి, పతాకం న్యూస్ :** రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల నం దు ప్రిన్సిపల్ ఎస్ సత్యవేణి ఆధ్వ ర్యంలో ముస్తాబు కార్యక్రమం వి ద్యార్థినులతో నిర్వహించడం జరి గింది. ప్రభుత్వ విద్య మరియు ప్రజారోగ్య వ్యూహాలలో భాగంగా ఈ కార్యక్రమం ప్రవేశ పెట్టడం జరిగిందని, విద్యార్థులలో రోజువారి పరిశుభ్రత అలవాట్లు పెంపొందించడానికి రూపొందించబడిన ప్రభుత్వ స్థాయి మంచి కార్యక్రమమని ప్రిన్సిపల్ సత్యవేణి కొనియాడారు. ఎంఈఓ కెవివి సత్యనారాయణ దొర మాట్లాడుతూ ఈ ముస్తాబు కార్యక్రమం యొక్క వ్యూహం, దాని మూలాలు, విస్తృత స్థాయి ప్రభుత్వ లక్ష్యాలతో సమగ్ర అనుసంధానం మరియు రాష్ట్రవ్యాప్త అమలు యొక్క ఆవశ్యకతను వివరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు అప్పారావు, గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన



**శ్రీకాకుళం, పతాకం న్యూస్:** జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిం చిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ముగిసింది. ఈ ప్రదర్శనలో చిన్నారుల ఆవిష్కరణలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. జిల్లా నలుమూలల నుంచి వివిధ పాఠశాల లకు చెందిన విద్యార్థులు, ఉపాధ్యాయులు మొత్తం 310 సైన్స్ నమూనాలను ప్రదర్శించారు. వ్యవసాయం, పర్యావరణం, ఆరోగ్యం, గణిత నమూనాలు వంటి విభిన్న విభాగాల్లో రూపొం దించిన ప్రాజెక్టులు అందరినీ ఆలోచింపజేశాయి. ఇందులో అత్యుత్తమంగా ఉన్న 11 ప్రాజెక్ట లు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికచేశారు. వీటిలో 7 గ్రూపు, 2 వ్యక్తిగత, 2 ఉపా?ధ్యాయుల ప్రాజెక్టులున్నాయి. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను, మార్గదర్శక ఉపాధ్యా యులను డీఈవో రవిబాబు అభినందించారు. కార్యక్రమంలో ఉప విద్యాశాఖా??ధికారులు, ఆర్.విజయకుమారి, పి.విలియమ్స్, జిల్లా సైన్స్ అ?ధికారి ఎన్.కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు. జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌లో ఇసుక పాలెం హైస్కూల్ విద్యార్థినులు ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని హెచ్ ఎం అనిల్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు శ్రీకాకుళంలో జరిగిన సైన్స్‌ఫెయిర్‌లో డీఈవో రవిబాబు బహుమతి అందించి అభినందించారన్నారు. న్యూక్లియర్ ఎనర్జీ, గ్రీన్ ఎనర్జీ అంశంపై విద్యార్థులు ప్రాజెక్టును ప్రదర్శించారన్నారు. ఈ సందరరేగా వారిని హెచ్‌ఎంతో పాటు ఉపాధ్యాయులు ప్రసాదరావు, విజయలక్ష్మి, గ్రామస్థులు అభినందించారు.

## స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ భారత్ కార్యక్రమం



**నక్కపల్లి, పతాకం న్యూస్:** గ్రామాన్ని ప్రతిరోజు శుభ్ర పరుస్తూ స్వచ్ఛ గ్రామంగా తయారు చేయాలని పంచా యతీ కార్యదర్శి వెంకటరమ ణ, సర్పంచ్ వెంకటేశ్వరరావులు అన్నారు. ఉద్దండ పురం గ్రామంలోని మూడవ శనివారం కావడంతో గ్రామం లోని స్వచ్ఛభారత్ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని వీధులన్నీ శుభ్రపరిచారు. ఉపాధి హామీ కూలీలతో గ్రామాన్ని శుభ్రపరిచి, అనంతరం స్వచ్ఛభారత్ స్వచ్ఛ ఆంధ్ర గా తీర్చిదిద్దాలని ఈ మేరకు గ్రామంలోని చెత్తను శుభ్రపరిచి స్వచ్ఛ గ్రామంగా తయారు చేయించాలని ప్రమాణం చేయించారు. అనంతరం వీధులన్నీ శుభ్రపరిచి, గ్రామంలోని పలుచోట్ల మొక్కలు నాటి కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోడగట్ల వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ బచ్చల రాజు, మాజీ సర్పంచ్ పొడగట్ల రమణ, వీఆర్పి గణేష్, తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కుర్ర బాబ్జి, డిజిటల్ అసిస్టెంట్ ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ధ్యానంపై శిక్షణ



**నక్కపల్లి, పతాకం న్యూస్:** నక్కపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం సాయంత్రం డిసెంబర్ 21 ప్రపంచ ధ్యాన దినోత్సవం పుర స్కరించుకొని విద్యార్థులకు ధ్యానంపై శిక్షణా తరగతులు నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం శివయ్య ఆధ్వర్యంలో వేంపాడు ఆయుష్ యోగా ఇన్ స్ట్రక్టర్ డి. రాంబాబు, ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఎలమంచిలి యోగా గురు ఎ.గంగాధర్ డిగ్రీ విద్యార్థులకు ప్రాణాయామం, భస్త్రిక, కపాల భాతి, ధ్యానంపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శివయ్య మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే యోగా ధ్యానం నేర్చుకోవడం వల్ల భవిష్యత్తులో ఎటువంటి అనారోగ్యాలు దరి చేరవని అన్నారు. ధ్యానం వల్ల పిల్లలకు మానసిక ప్రశాంతత కలిగి జ్ఞాపకశక్తి పెరుగుతుందన్నారు. యోగా శిక్షకులు రాంబాబు, గంగాధర్ మాట్లాడుతూ కోపాన్ని నియంత్రించేందుకు ధ్యానం ఉపకరిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వేంపాడు ఆయుష్ డాక్టర్ కె. రఘు, ఫార్మసిస్ట్ రామకృష్ణ, డిగ్రీ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వ సాయం



**పాతపట్నం, పతాకం న్యూస్:** అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వం సాయం అందిస్తుందని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు తెలిపారు. తన క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. నియోజకవర్గ పరిధిలోని కొత్తూరు మండలం దిమిలి గ్రామానికి చెందిన గేదెల స్వప్నకు రూ.60వేలు, బండారు లక్ష్మికు రూ.50,250 చొప్పున్న చెక్కులను అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న వీరు తమ ఆర్థిక పరిస్థితిని ఎమ్మెల్యేకు వివరించడంతో సీఎంఆర్‌ఎఫ్ ద్వారా సాయం అందించాఉ. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గతప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందిపడ్డారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు అండగా నిలిచిందన్నారు. కార్యక్రమంలో లబ్ధిదారు లతోపాటు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## యథేచ్ఛగా గ్రావెల్ దందా..



**పాలకొండ, పతాకం న్యూస్:** జిల్లాలో గ్రావెల్, కంకర తవ్వకాలకు అడ్డూ అదుపు లేకుండాపోతోంది. రేయింబవళ్లు యథేఛగా తవ్వకాలు జరుగుతున్నా.. అధికార యంత్రాంగం చోద్యం చూస్తోంది. జిల్లా వ్యాప్తంగా పోడు, డీపట్టా, కొండపోడు, కొండపోరంబోకు భూములతో పాటు అటవీశాఖ పరిధిలో కొండలకు కొదవలేదు. అయితే అక్రమార్కులు వాటిని అడ్డాగా చేసుకుని తవ్వకాలు చేపడుతున్నారు. ప్రధానంగా పాలకొండ, సీతంపేట, వీరఘట్టం, భామిని, కురుపాం, సాలూరు, జియ్యమ్మవలస, పార్వతీపురం, గుమ్మలక్ష్మీపురం తదితర మండలాల్లో జోరుగా ఈ దందా కొనసాగిస్తున్నారు. ట్రాక్టర్లు, టిప్పర్లతో అక్రమంగా ఇతర ప్రాంతాలకు గ్రావెల్‌ను తరలిస్తున్నారు. దీనిపై సంబంధిత అధికారులు స్పందించకపోవడంతో అక్రమార్కులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. పాలకొండ మండలంలోని అట్టలి సమీపంలో ఉన్న కొండ వద్ద కొన్నేళ్లుగా అక్రమార్కులు గుట్టుగా యంత్రాలతో తవ్వకాలు జరిపి విలువైన సహజ సంపదను దోచుకుంటున్నారు. మరికొద్దిరోజుల్లో ఈ గ్రావెల్ కొండ కనుమరుగయ్యే పరిస్థితి కనిపిస్తోంది. ఎటువంటి అనుమతులు తీసుకోకుండానే అక్రమార్కులు జిల్లా వ్యాప్తంగా గ్రావెల్ తవ్వకాలు చేపడుతున్నారు. రోజూ వందలాదిగా ట్రాక్టర్లు, టిప్పర్ల ద్వారా గ్రావెల్‌ను ఇతర రాష్ట్రాలు, జిల్లా లకు తరలిస్తున్నారు. ఈ అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలంటే గనులశాఖాధికారులు ప్రభుత్వ భూముల్లో ఉన్న గ్రావెల్‌కు అధికారికంగా బహిరంగ వేలం వేసి.. తవ్వకాలకు అనుమతి ఇవ్వాల్సి ఉంది. తద్వారా ప్రభుత్వానికి ఆదాయం చేకూరే అవకాశం ఉంది. కానీ వారు ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదు. దీంతో అక్రమార్కులు బహిరంగ మార్కెట్‌లో అధిక ధరలకు గ్రావెల్‌ను విక్రయిస్తున్నారు. ట్రాక్టర్ లోడ్ రూ.1500 నుంచి రూ. 2వేలు వరకు వసూలు చేస్తున్నారు. టిప్పర్ లోడ్‌కైతే రూ.4 వేలు నుంచి రూ.8వేల వరకు వసూలు చేస్తున్నారు. మొత్తంగా ఉచి తంగానే గ్రావెల్ దోపిడీ చేసి.. బహిరంగ మార్కెట్లో వాటిని విక్రయించి లక్షలాది రూపాయలను ఆర్జిస్తున్నారు.

## వెంటనే గిరిజన పాఠశాల విద్యార్థులకు వేడి నీరు, స్వెటర్లు కల్పించాలి

**పాడేరు, పతాకం న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లాలోని ప్రభుత్వ, గిరిజన సంక్షేమ పాఠశాలల్లో చదువ ుతున్న విద్యార్థులు తీవ్ర చలికి గురై ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం -5 ఉష్ణోగ్రత వరకు చలి నెలకొన్న నేపథ్యంలో ఉదయం స్నానం చేసి సమయానికి పాఠశాలకు హాజరు కావడం కష్టమవుతోంది.గతంలో సోలార్ ప్లాంట్ల ద్వారా వేడి నీరు అందించినప్పటికీ, ప్రస్తుతం జిల్లాలోని దాదాపు అన్ని పాఠశాలల్లో సోలార్ సిస్టమ్స్ సరిగా పనిచేయడం లేదని గిరిజన విద్యార్థి సంఘం జి ఎస్ యు ఆరోపిస్తోంది. దీంతో విద్యార్థులు చలికి భయపడి ఇళ్లకు వెళ్లిపోయే పరిస్థితి ఏర్పడుతోందని, దీనివల్ల చదువుకు దూరమవుతున్నారని సంఘం తెలిపింది. ఈ నేపథ్యంలో గిరిజన విద్యార్థి సంఘం జి ఎస్ యు తరపున జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, సంబంధిత అధికారులకు కింది డిమాండ్లు చేసింది:పాఠశాలల్లో సోలార్ ప్లాంట్లను వెంటనే మరమ్మతు చేసి వేడి నీరు సదుపాయం కల్పించాలి. విద్యార్థులకు స్వెటర్లు, చలి దుప్పట్లు, ఇతర శీతాకాల సదుపాయాలు అందించాలి. ఈ కార్యక్రమంలో జి ఎస్ యు నాయకులు బూడిదే మాధవరావు, మణుగూరు బాబుజి, కిరిసాని కిశోర్, చంటి తదితరులు పాల్గొన్నారు.

## బిల్లులపై అనధికార ఫ్రీజింగ్..
## అత్యవసరం అయితేనే చెల్లింపులు



**అమరావతి, పతాకం న్యూస్:** ఖజానాను ఆర్థిక కష్టాలు వేధిస్తున్నాయి. సమకూరుతున్న ఆదాయం చాలకపోవడంతో వేల కోట్ల రూపాయల బిల్లులు చెల్లించలేని పరిస్థితికి చేరుకుంటున్నాయి. బిల్లుల చెల్లింపులపై అనధికార ఫ్రీజింగ్ అమలు చేసినట్లు అధికారులు చెబుతున్నారు. ఏ బిల్లులు చెల్లించాలి, వేటిని నిలిపివేయనాలన్నదానిపై ఒకటికి రెండుసార్లు ఆలోచించి చెల్లిస్తున్నట్లు సమాచారం. దీనివల్ల ఎప్పటి నుంచో పనులు చేసి బిల్లుల కోసం వేచి చూస్తున్న చిన్న చిన్న కాంట్రాక్టర్లు గగ్గోలు పెడుతున్నారు. గత కొన్నేళ్లుగా వస్తున్న ఆదాయానికి, చేస్తున్న ఖర్చులకు మధ్య భారీ అంతరం ఏర్పడడంతో ఖజానా లోటు దిశగా సాగుతోంది. దీంతో ఉద్యోగులకు చెల్లించాల్సిన బిల్లులతోపాటు, ఇతర కీలక బిల్లులను కూడా నిలిపివేస్తున్నట్లు తెలిసింది. వాస్తవానికి ఆర్థిక ఇబ్బందులు నెలకొన్న సమయంలో బిల్లులను నిలిపివేయడం, వాటిపై ఫ్రీజింగ్ అమలు చేయడం గతంలో కూడా జరిగింది. ఒక సందఠరేలో అయితే నేరుగా ఫ్రీజింగ్ అమలు చేయడం కూడా విశేషం తాజాగా అదే పరిస్థితి మళ్లీ వచ్చినట్లు చెబుతన్నారు. అయితే అధికారిక ఫ్రీజింగ్ను ప్రకటిస్తే ప్రభుత్వంపై విమర్శలు వస్తాయన్న కారణంగా అనధికారిక అంక్షలు అమలు చేస్తున్నట్లు ఒక అధికారి వ్యాఖ్యానించారు. ప్రస్తుత రాష్ట్ర ఖజానాపై 50 వేల కోట్ల వరకు పెండింగ్ భారం ఉన్నట్లు ఒక అధికారి చెప్పారు. ఇందులో సగం వరకు ఉద్యోగులకు సంబంధించిన బిల్లులు ఉండగా, మిగిలిన సగం కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన వివిధ నిర్మాణ పనుల బిల్లులు ఉన్నట్లు చెప్పారు. ఇవి కాకుండా జిల్లా స్థాయిలో మరికొన్ని వేల కోట్ల బిల్లులు ఉన్నాయని సమాచారం. ప్రతి యేటా చివరిలో చెల్లించాల్సిన బిల్లులను వచ్చే ఏడాదికి బదలాయించడం ఆనవాయి తీగా వస్తోంది. అయితే ఈ సారి మాత్రం 2024–25 సంవత్సరానికి చెందిన పెండింగ్ బిల్లులను అలాగే వదిలేసారు తప్ప 2025- 26 సంవత్సరానికి బదలాయించలేదని తెలిసింది. ఇవి కూడా కలుపుకుంటే మొత్తం బిల్లుల బకాయిలు లక్ష నుంచి 1.20 లక్షల కోట్లకు చేరుకుంటాయని ఓ సీనియర్ అధికారి వ్యాఖ్యానించారు. ఇలా మొత్తం బిల్లుల భారం గణనీయంగా పెరిగిపోవడం వల్లనే అనధికార ఆంక్షలు విధించాల్సి వస్తోందని చెబుతున్నారు.

## పోలీసులకు చిక్కిన శిశువులను
## విక్రయించే ముఠా



**విజయవాడ, పతాకం న్యూస్:** శిశువుల విక్రయంలో కొత్తకోణం వెలుగులోకి వచ్చింది. ఢిల్లీ ముఠాతో విజయవాడ గ్యాంగ్‌కు ఉన్న సంబంధంతోనే శిశువులు ఇక్కడికి వస్తున్నట్టు తేలింది. ముఠాను నడుపుతున్న బలగం సరోజినికి శిశువులను విక్రయిస్తున్న ఢిల్లీకి చెందిన కిరణ్‌శర్మ, భారతిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. సరోజిని పోలీసులకు దొరికిపోయిందన్న సమాచారం తెలుసుకున్న వారిద్దరూ ఢిల్లీ నుంచి మకాం మార్చేశారు. మహారాష్ట్రలోని బలార్షకు పారిపోయినట్టు గుర్తించారు. వారిని అరెస్టు చేసి విజయవాడకు తీసుకొచ్చారు. కిరణ్‌శర్మను మహిళా పోలీసులు, భారతీని భవానీపురం పోలీసులు కోర్టులో హాజరుపరిచారు. కిరణ్‌శర్మ ఈ ఏడాది మార్చిలో ఇక్కడ నమోదైన కేసులో నిందితురాలిగా ఉంది. నాటి నుంచి ఆమె పోలీసులకు చిక్కలేదు. తాజాగా నమోదైన కేసుల్లో ఆమె పేరును సరోజిని పోలీసులకు తెలిపింది. దీంతో ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి. కిరణ్‌శర్మ భర్త హితేష్ ఢిల్లీలో కారుడ్రైవర్. ఆమె సొంత రాష్ట్రం ఉత్తరాఖండ్. అక్కడి నుంచి ఉపాధి నిమిత్తం భర్తతో కలిసి కొన్నాళ్ల కిందట ఢిల్లీకి వచ్చింది. కొన్ని నెలలపాటు సంతాన సాఫల్య కేంద్రాల్లో పనిచేసింది. తర్వాత ఆయా కేంద్రాలకు సరోగసీ కోసం మహిళలను సరఫరా చేసేది. తర్వాత చిన్నపిల్లలను కొని విక్రయించడం మొదలుపెట్టింది. ఇందుకోసం సుల్తాన్‌పూర్‌కు చెందిన భారతి అనే మహిళను సహాయకురాలిగా నియమించుకుంది. ఢిల్లీలోని మురికివాడల్లో పిల్లలను పెంచడం భారంగా భావించే కుటుంబాలను సంప్రదించి శిశువులను కొనుగోలు చేస్తోంది. వారిని వివిధ రాష్ట్రాల్లో పరిచయం ఉన్న ముఠాలకు విక్రయిస్తోంది. ఢిల్లీ నుంచి ఇద్దరు శిశువులను ఈనెల 17న కిరణ్‌శర్మ, భారతి కలిసి విజయవాడకు తీసుకొచ్చారు. ఆ ఇద్దరినీ సరోజిని చేతుల్లో పెట్టారు. సాధారణంగా సరోజిని ఒక్కో శిశువును రూ.లక్ష నుంచి రూ.2 లక్షలకు కొని అధిక ధరలకు విక్రయిస్తోంది. ఈ ఇద్దరు పిల్లల విషయం కిరణ్‌శర్మతో ఎలాంటి బేరం కుదరలేదు. ఈ శిశువులను విక్రయించాక డబ్బు పంపుతానని సరోజిని చెప్పింది. ఒక చిన్నారిని రూ.3 లక్షలకు నున్నలో దంపతులకు సరోజిని విక్రయించింది. అనంతరం సరోజిని పోలీసులకు దొరికిపోయింది. 24 గంటల్లో కోర్టులో హాజరుపరచాల్సి ఉండటంతో పోలీసులు కిరణ్‌శర్మ, భారతిని రిమాండ్‌కు పంపారు.

## టీటీడీకి ఇండియన్ బ్యాంక్ భారీ విరాళం

**తిరుపతి, పతాకం న్యూస్:** తిరుమల శ్రీవారి దర్శనార్థం విచ్చేసే భక్తుల భద్రతను మరింత పటిష‘ం చేసేందుకు ఇండియన్ బ్యాంక్ ముందుకు వచ్చింది. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)కు దాదాపు రూ.38 లక్షల భారీ విరాళాన్ని అందజేసింది. అలిపిరి చెక్ పోస్ట్ వద్ద భక్తుల లగేజీని తనిఖీ చేసేందుకు అత్యాధునిక సెక్యూరిటీ స్కానర్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఈ నిమిత్తం ఇండియన్ బ్యాంక్ ఈ విరాళాన్ని అందించింది. తిరుమలలోని టీటీడీ అదనపు ఈవో క్యాంపు కార్యాలయంలో ఇండియన్ బ్యాంక్ ఫీల్డ్ మేనేజర్ ప్రణేశ్ కుమార్, రూ.37,97,508 విలువైన విరాళం డీడీని టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ బ్యాంక్ జోనల్ మేనేజర్ ఎం.సెల్వరాజ్, డిప్యూటీ జోనల్ మేనేజర్ ఇందిరా, తిరుమల బ్రాంచ్ మేనేజర్ రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఏపీకి శరాఘాతంగా 'జీ రామ్ జీ' పథకం
## ఇప్పుడు ఏపీ వాటా 40 శాతం భరించాల్సిందే



**అమరావతి, పతాకం న్యూస్:** కేంద్ర ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి రాం రాం చెప్పేసింది. దాని స్థానంలో గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ గ్రామీణ్ (జీ రామ్ జీ) పథకాన్ని తీసుకొచ్చింది. పేరుతోపాటు అమలు తీరూ మారింది. ఇది ఏపీకి శరాఘాతమే అని నిపుణులు పేర్కొంటున్నారు. 'ఉపాధి హామీ'లో కేంద్రం నూరు శాతం వేతనాలను భరించేది. ఇప్పుడు అందులో 40 శాతం రాష్ట్రాలు భరించాలని చెప్పడంతో, ఈ పథకం మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. ఈ పథకం వినియోగంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే మొదటి స్థానంలో ఉంది. కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాల్లో అత్యంత ఉపయోగకరమైన ఉపాధి హామీ పథకం మన రాష్ట్రానికి కల్పతరువనే చెప్పాలి. మొదట మన రాష్ట్రంలోనే ఉపాధి హామీ పథకాన్ని అనంతపురం జిల్లాలో 20 ఏళ్ల క్రితం కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. ఏటా దేశంలోనే ప్రగతిలో మనమే ముందుంటూ వచ్చాం. ఏటా కేంద్రం విడుదల చేసే ఉపాధి నిధుల్లో సింహభాగం ఆంధ్రప్రదేశ్‌కు చేరుతున్నాయి. దేశ వ్యాప్తంగా 'ఉపాధి' అవార్డులు కూడా మన రాష్ట్రమే దక్కించుకుంటోంది. విభజన తర్వాత కేంద్రం నుంచి ఏపీకి మొత్తం మొత్తం రూ.87 వేల కోట్లు ఇప్పటివరకు ఉపాధి నిధులు అందాయి. సిమెంట్ రోడ్లు, డ్రైన్లు, అంగన్‌వాడీ భవనాలు, పంచాయతీ భవనాలు, మినీ గోకులాలు తదితర శాశ్వత ఆస్తులను ఈ నిధులతో సమకూర్చారు. ఇందులోంచి.. శ్రామికుల ఖాతాల్లో భత్యాలు జమ చేశారు. కేంద్రం తెచ్చిన జీ రామ్ జీ చట్టంతో రాష్ట్రాలపై పెనుభారం పడనున్నదని అధికారులు అంచనా వేస్తున్నారు. పాత చట్టంలో.. పనులు అడిగిన శ్రామికులకు వెంటనే పనికల్పించారు. 15 రోజుల్లోపే వేతనాలు అందించారు. ఆలస్యమైతే, ఆ కాలానికి పరిహారంతోపాటు నిరుద్యోగ భృతి అందించారు. తాజా చట్టం నార్మేటివ్ విధానాన్ని తీసుకురానుంది. అంటే, రాష్ట్రాలకు ఇంత బడ్జెట్ అని కేటాయిస్తారు. ఆ బడ్జెట్ పరిమితుల్లోనే ఖర్చు చేయాల్సి ఉంటుంది. అందువల్లే ఉపాధి పథకంలో ఏపీకి స్పీడ్‌కు బ్రేకులు పడనున్నాయని అధికారులు చెబుతున్నారు.

శ్రామికుల వేతనాలు నేరుగా కేంద్రం నుంచి వారి ఖాతాల్లో జమ అయ్యేవి. అందుకోసం రాష్ట్ర వాటా చెల్లించాల్సిన అవసరం లేదు.

మెటీరియల్ నిధుల విషయంలో కేంద్రం 75శాతం మంజూరుచేస్తే, రాష్ట్రం 25శాతం భరించేది. ఏటా సుమారు రూ.8 వేల కోట్లకు పైగా కేంద్రం నుంచి ఉపాధి నిధులు రాష్ట్రానికి అందుతున్నాయి. ఇందులో మెటీరియల్ నిధుల కోసం మనం వాడే నిధులు రూ.2500 కోట్ల నుంచి రూ.3వేల కోట్ల వరకు ఉంటాయి. అందులో రాష్ట్ర వాటా రూ.600 కోట్ల నుంచి రూ.750 కోట్ల దాకా ఉంటుంది. మిగిలిన రూ.7 వేల కోట్లకు పైగా రాష్ట్రానికి కేంద్ర నిధులందేవి. కొత్త చట్టం ప్రకారం.. మొత్తం రూ.8 వేల కోట్లకు గాను రాష్ట్ర ప్రభుత్వం రూ.3,200కోట్లు తన వాటాగా చెల్లించాల్సి వస్తుంది. దీంతో కేంద్రం నుంచి కేవలం రూ.4,800 కోట్లు మాత్రమే లభిస్తాయి. దీంతో నిధులకు భారీగా గండిపడుతుంది. అంతేకాకుండా ఇంత మొత్తంలో రాష్ట్ర వాటా చెల్లించాల్సిన రావడంతో రాష్ట్ర ప్రభుత్వం కూడా భారీగా నిధులు అడగడానికి సంశయిస్తుందని అధికారులు పేర్కొంటున్నారు. గత ఏడేళ్లుగా కేంద్ర ప్రాయోజిత పథకాలకు రాష్ట్ర వాటా చెల్లించలేకపోవడం వల్ల పలు పథకాలను సద్వినియోగం చేసుకోలేని దుస్థితిలో ఏపీ ఉంది. జగన్ హయాంలో జల్ జీవన్ మిషన్ విషయంలో ఇదే జరిగింది. దానివల్ల ఈ పథకం ఫలాలు ఐదేళ్లూ సద్వినియోగం చేసుకోలేకపోయాం. కూటమి సర్కారు వచ్చిన తర్వాత కూడా కేంద్ర ప్రాయోజిత పథకాలకు చెల్లించాల్సిన వాటా సమీకరించుకోవడంలో ఆపసోపాలు పడుతోంది. ఈ నేపథ్యంలో ఉపాధి పథకానికి రాష్ట్ర ప్రభుత్వం వాటా చెల్లించి ఈ పథకాన్ని అమలు చేయడం దుర్లభం అవుతుందని అధికారులు అభిప్రాయపడుతున్నారు.

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని (ఎంజీ నరేగా) 2005లో చట్టరూపంలో తెచ్చారు. పనులు కల్పించడంతోపాటుగా ఈ పథకంలో నీటి సంరక్షణ, గ్రామీణ రోడ్లు, భూఅభివృద్ధి, గ్రామాల్లో అన్ని రకాల మౌలిక వసతుల కల్పన చేపట్టారు. దీంతో ప్రపంచ వ్యాప్తంగా అత్యంత పెద్ద గ్రామీణ ఉపాధి పథకంగా ఎంజీ నరేగా పేరుగాంచింది. ఈ పథకం గ్రామాల రూపురేఖలను మార్చేసింది. వ్యక్తిగత ఆస్తులతోపాటు పంచాయతీ ఆస్తుల సమకూర్చడంలో దీని పాత్ర మరువలేనిది.

# ఎస్ఐఆర్‌తో భారీగా ఓట్ల కోత..

**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)తో తమిళనాడులో 97 లక్షలు, గుజరాత్‌లో 73.7 లక్షల మంది ఓటర్లను తొలగించారు. వలసలు, మరణం, బోగస్ ఓట్లను భారీగా తొలగించినట్టు అధికారులు చెబుతున్నారు. సవరించిన జాబితాలో అర్హులైన ఓటర్లను చేర్చడానికి దావాలు, అభ్యంతరాల కోసం 2026 జనవరి 18 వరకు గడువు ఉంటుందని తమిళనాడు సిఇఒ కార్యాలయం తెలిపింది. తమిళనాడు ప్రధాన ఎన్నికల అధికారి విడుదల చేసిన వివరాల ప్రకారం, 66.4 లక్షల మందిని వలస వెళ్లినందున ముసాయిదా జాబితా నుంచి తొలగించారు. మరో 26.9 లక్షల మంది మరణించినట్టు గుర్తించారు. 3.98 లక్షల మంది ఓటర్లు బహుళ చోట్ల నమోదు చేసుకున్నట్టు కనుగొన్నట్టు ఇసి పేర్కొంది. 5.43 కోట్ల మంది ఓటర్ల నుంచి గణన పత్రాలు సేకరించినట్టు తెలిపింది. ఇది రాష్ట్రంలోని మొత్తం ఓటర్లలో 84.81 శాతానికి సమానం. ఈ నెల 19 నాటికి, ”6,41,14,587 మంది ఓటర్లలో, 5,43,76,755 మంది ఓటర్లు తమ గణన పత్రాలను సమర్పించారు.

గుజరాత్ ముసాయిదా ఓటర్ల జాబితా కూడా ఇసి విడుదల చేసింది, ఇందులో సుమారు 73.7 లక్షల పేర్లు తొలగించారు. గుజరాత్ ప్రధాన ఎన్నికల అధికారి అందించిన డేటా ప్రకారం, ముసాయిదా ఓటర్ల జాబితా నుంచి 18.07 లక్షల మంది ఓటర్లు మరణించినట్టు గుర్తించి.. వాటిని తొలగించారు. 51.86 లక్షల మంది ఓటర్లు ”చిరునామా మారారు / గైర్హాజరు” అని గుర్తించి.. ఆ పేర్లను తీసివేశారు. 3.81 లక్షల మంది ఓటర్లు ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదు చేసుకున్నట్టు గుర్తించారు.

తమిళనాడు, గుజరాత్ సిఇఒ కార్యాలయాలు సవరించిన జాబితాలో అర్హులైన ఓటర్లను చేర్చడానికి అభ్యంతరాలు , ఫిర్యాదుల స్వీకరణ గడువు జనవరి 18, 2026 వరకు ఉంటుందని తెలిపాయి. ”ఈ నెల 19 నుంచి వచ్చే నెల 18 వరకూ అభ్యంతరాలు,



ఫిర్యాదుల స్వీకరణ గడువులోగా తొలగించిన వారు ఓటర్ల జాబితాలో తిరిగి చేర్చవచ్చు,” అని అధికారులు పేర్కొన్నారు.పశ్చిమ బెంగాల్, రాజస్థాన్, గోవా, పుదుచ్చేరి , లక్షద్వీప్‌తో సహా మూడు రాష్ట్రాలు , రెండు కేంద్రపాలిత ప్రాంతాల్లో భారత ఎన్నికల సంఘం (ఇసిఐ) ముసాయిదా ఓటర్ల జాబితాలను ప్రచురించిన కొన్ని రోజుల తర్వాత తమిళనాడు, గుజరాత్ ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేసింది. బిజెపియేతర ప్రభుత్వాలను దెబ్బతీయటానికే ఎస్ఐఆర్ ప్రక్రియను ఇసిఐ చేపట్టిందని పలువురు విమర్శించారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో మైనార్టీ వర్గాల ఓట్లను తొలగించి, వచ్చే ఎన్నికల్లో ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగా ఓట్‌చోరీకి పాల్పడుతున్నారని ప్రతిపక్షాలు పేర్కొన్నాయి.

## తిరుమల పరకామణి కేసు..
## హైకోర్టు కీలక సూచనలు




**తిరుపతి, పతాకం న్యూస్:** తిరుమల శ్రీ వేంకటేశ్వర ఆలయంలోని పరకామణి (కానుకల లెక్కింపు) విభాగాన్ని పూర్తిగా ప్రక్షాళన చేయాలని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)ను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశించింది. కానుకల లెక్కింపులో అవినీతి, చోరీలు, నిధుల దుర్వినియోగాన్ని నిరోధించడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), అత్యాధునిక యంత్రాలను ఉపయోగించి మానవ ప్రమేయాన్ని తగ్గించాలని స్పష్టం చేసింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ గన్నమనేని రామకృష్ణ ప్రసాద్ కీలక ఉత్తర్వులు జారీ చేశారు. పరకామణిలో సంస్కరణలను రెండు దశల్లో చేపట్టాలని హైకోర్టు నిర్దేశించింది. తక్షణ చర్యల్లో భాగంగా హుండీల సీలింగ్, రవాణా, లెక్కింపు ప్రక్రియల్లో భద్రతాపరమైన మార్పులపై రెండు వారాల్లో నివేదిక సమర్పించాలని ఆదేశించింది. ఇక శాశ్వత ప్రణాళికలో భాగంగా కానుకల వర్గీకరణ, విదేశీ కరెన్సీ గుర్తింపు, విలువైన లోహాలు, రాళ్లను వేరు చేయడం కోసం ఏఐ ఆధారిత సాంకేతిక వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించింది. ఇందుకోసం సాంకేతిక నిపుణులను నియమించుకోవాలని, అవసరమైతే ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తులైన నిపుణుల సహాయం తీసుకోవాలని పేర్కొంది. ఈ శాశ్వత ప్రణాళికపై ఎనిమిది వారాల్లోపు ముసాయిదాను కోర్టుకు సమర్పించాలని గడువు విధించింది. భక్తులు హుండీలో సమర్పించే కానుకలు వారి విశ్వాసానికి ప్రతీక అని, వాటిని కాపాడాల్సిన నైతిక, ధార్మిక బాధ్యత టీటీడీ ధర్మకర్తల మండలిపై ఉందని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. ఈ ప్రక్రియలో ఏ చిన్న లోపం జరిగినా ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తుల మనోభావాలు దెబ్బతింటాయని పేర్కొన్నారు. ఇదే కేసులో నిందితుడిగా ఉన్న రవికుమార్, అతని కుటుంబ సభ్యుల ఆస్తుల వివరాలను వారంలోపు సీల్డ్ కవర్‌లో సమర్పించాలని ఏసీబీ డీజీని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 26వ తేదీకి వాయిదా వేసింది.

# కిడ్నీలు ఆరోగ్యంగా ఉండాలంటే రోజుకు ఎంత నీరు తాగాలి?

కిడ్నీ ఆరోగ్య విషయంలో హైడ్రేషన్ కీలక పాత్ర పోషిస్తుంది. ఎందుకంటే, కిడ్నీలు రక్తం నుంచి వ్యర్థాలను, విషాన్ని ఫిల్టర్ చేయడానికి సహాయపడుతుంది. సరైన హైడ్రేషన్ మూత్ర పిండాల్లో రాళ్లు, మూత్ర నాళాల ఇనెక్షన్లు నివారించడానికి దోహదపడుతుంది. నీరు కిడ్నీల పనితీరును ప్రతికూలంగా ప్రభావితం చేస్తుందంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో శరీరంలో సరిపడినంత నీరు లేకపోతే అనేక అనారోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని చెబుతున్నారు. మరి కిడ్నీలు ఆరోగ్యంగా ఉండాలంటే రోజుకి ఎన్ని నీళ్లు తాగాలో ఇప్పుడు తెలుసుకుందాం! నీరు ఎంత ఎక్కువగా తాగితే ఆరోగ్యానికి అంత మంచిదంటున్నారు నిపుణులు. నీరు తాగడం వల్ల అనేక లాభాలున్నాయని చెబుతున్నారు. శరీరం డీహైడ్రేషన్ కాకుండా ఉంటుందని, చర్మం నిగనిగలాడుతుందని తెలియజేస్తున్నారు. ముఖ్యంగా, కిడ్నీలు ఆరోగ్యంగా ఉండటంలో నీరు దోహదపడుతుందని వివరిస్తున్నారు. అధిక మొత్తంలో నీరు తాగడం వల్ల వడపోత సమయంలో కిడ్నీల్లో పేరుకుపోయిన మలినాలు తొలిగిపోతాయని పేర్కొంటున్నారు. దీంతో కిడ్నీలో రాళ్లు ఏర్పడటం, మూత్రశయ ఇనెక్షన్లు లాంటి సమస్యలు తక్కువగా ఉంటాయని తెలియజేస్తున్నారు. ఈ క్రమంలో ప్రతిరోజూ 6-8 గ్లాసుల నీరు తాగాలని %ఎఱుసఅవఎ తీవంఝుతీఎష్ట్ర.బసఎ% అధ్యయనం పేర్కొంది. కానీ, శరీరానికి ఎంత నీరు అవసరమనేది మన ఆరోగ్యంతో పాటు ఉషో?గ్రత, శారీరక శ్రమ, పనుల వంటి వాటిపై ఆధారపడి ఉంటుందంటున్నారు నిపుణులు.



మూత్రం, చెమట, మలం ద్వారా మలినాలు బయటకు పోవటానికి, శరీర ఉష్ణోగ్రత నార్మల్‌గా ఉండటానికి, కీళ్లు తేలికగా కదలటానికి, సున్నితమైన కణజాలాలు దెబ్బతినకుండా ఉండటానికి నీరు తోడ్పడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఒకవేళ శరీరంలో నీటి శాతం తగ్గితే ఇలాంటి పనులన్నీ మందగిస్తాయని అంటున్నారు. అంతేకాకుండా, శరీరాన్ని సహజంగా కిడ్నీల ద్వారా డిటాక్స్ చేసే శక్తి నీళ్లకే ఉందని తెలియజేస్తున్నారు. నీరు శాతం తగ్గితే రక్తంలో యూరిక్ యాసిడ్ స్థాయిలు పెరుగుతాయని వివరిస్తున్నారు. ఈ క్రమంలో యూరిక్ యాసిడ్ కిడ్నీల ద్వారానే బయటకు వెళ్తుందని, ఒకవేళ తగినన్ని నీళ్లు తాగకపోతే కిడ్నీల్లో రాళ్ల రూపంలో చేరుతుందని వివరిస్తున్నారు. శరీరంలో కాస్త నీరు తగ్గినా, వడకట్టే విధానంలో కిడ్నీల పనితీరు నెమ్మదిస్తుందని హెచ్చరిస్తున్నారు. తీవ్రమైన డీహైడ్రేషన్ మూత్రపిండాలు దెబ్బతినడానికి దారితీస్తుందని %చీఫ్ఱశీఖుశ్రీ ఖఱుసఅవఎ ఖీశీబఅస్ఘ్ఱశీఅ% అధ్యయనం పేర్కొంది. కాబట్టి, చాలా కష్టపడి పనిచేసేటప్పుడు లేదా వ్యాయామం చేసేటప్పుడు, ముఖ్యంగా వేడి, తేమతో కూడిన వాతావరణంలో తగినంత నీరు తాగడం ముఖ్యమని తెలిపింది.

ఎక్కువసేపు తీవ్రమైన ఎండలో లేదా అధిక వేడి ఉన్న ప్రదేశంలో పనిచేయడం వల్ల శరీరం నుంచి నీరు, లవణాలు అనేవి వేగంగా కోల్పోతారని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల శరీరం డీహైడ్రేట్ అవుతుందని తెలియజేస్తున్నారు. ఈ క్రమంలో శరీరంలో నీటి శాతం తగ్గితే, కిడ్నీల పనితీరుపై ఒత్తిడి పెరుగుతుందని అంటున్నారు. ఈ నేపథ్యంలో ఎండలో పనిచేసే రైతులు, కూలీలకు వేడి, ఒత్తిడి కారణంగా దీరికాలిక మూత్రపిండాల వైఫల్యానికి గురయ్యే ప్రమాదం ఉందని 'ద లాన్సెట్ రీజినల్ హెల్త్ సౌత్ ఈస్ట్ ఏషియా' జర్నల్ ప్రచురించింది.

కిడ్నీ సమస్యలు, రక్తంలో యూరిక్ యాసిడ్ పెరగకుండా ఉండేందుకు జీవనశైలి, ఆహారపు అలవాట్లలో మార్పులు చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. నీటి శాతం ఎక్కువగా ఉండే పుచ్చకాయ, దోసకాయ, పాలకూర వంటి వాటిని తీసుకోవాలని చెబుతున్నారు. శరీరంలోని మలినాలను తొలగించి, డీహైడ్రేట్ అవ్వకుండా ఉండేందుకు కొబ్బరినీళ్లు దోహదపడతాయని వివరిస్తున్నారు. అంతేకాకుండా, ప్రతి రోజూ వ్యాయామం చేస్తూ, బరువుని అదుపులో ఉంచుకోవాలని పేర్కొంటున్నారు. మద్యపానం, ధూమపానం చేయకపోతే కిడ్నీ సమస్యలు దరిచేరవని సలహా ఇస్తున్నారు.

# పొడిబారిన పెదాలకు ఇంట్లోనే పరిష్కారం!



సాధారణంగా శీతాకాలంలో పెదాలు పొడిబారుతుంటాయి. ఈ సమస్య నుంచి ఉపశమనం పొందడానికి లిప్ బామ్, పెట్రోలియం జెల్లీ వంటివి తరచుగా వాడుతుంటారు చాలామంది. వీటితో పాటు కొన్ని సహజ చిట్కాలు పాటిస్తే పెదాలు పొడిబారకుండా కాపాడుకోవచ్చని అంటున్నారు నిపుణులు. మరి, అదెలాగో ఇప్పుడు తెలుసుకుందాం! కొన్ని గులాబీ రేకులను పచ్చిపాలలో కొన్ని గంటల పాటు నానబెట్టాలి. తర్వాత వాటిని మెత్తని ముద్దలా చేసుకొని, లిప్ బామ్‌కి బదులుగా ఈ మిశ్రమాన్ని ఉపయోగించుకోవచ్చు. రోజుకి మూడు నుంచి నాలుగుసార్లు ఈ గులాబీ పేస్ట్‌ని పెదాలపై అప్లై చేసుకుంటే వాటి మృదుత్వాన్ని కాపాడుకోవచ్చు.

పాలమీగడలో ఉండే కొవ్వు పదార్థాలు పెదాలకు సహజ మాయిశ్చరైజర్‌గా పనిచేస్తాయి. అలాగే పగిలిన పెదాల్ని తిరిగి మ ృదువుగా మారుస్తుంది. ఈ ఫలితాన్ని పొందడం కోసం పాలమీగడను పెదవులకు రాసి కాసేపు ఆరనివ్వాలి. అనంతరం 10-15 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటిలో ముంచిన దూదితో తుడిచేస్తే సరిపోతుంది. ఇలా క్రమం తప్పకుండా చేస్తే మంచి ఫలితం ఉంటుంది.

కొంతమంది పెదవులు నల్లగా కనిపిస్తాయి. అలాంటప్పుడు నిమ్మరసం, తేనె చెంచా చొప్పున తీసుకొని వాటిని బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని పెదవులకు అప్లై చేసి పూర్తిగా ఆరనివ్వాలి. ఆ తర్వాత తడిగా ఉన్న వస్త్రంతో తుడిచేసుకోవాలి. అనంతరం పెదాలకు పెట్రోలియం జెల్లీ లేదా లిప్‌బామ్ రాసుకోవాలి. ఈ చిట్కాను క్రమం తప్పకుండా పాటించడం వల్ల పెదాలు పొడిబారకుండా, రంగులో మార్పు కనిపించే అవకాశం ఉంటుంది.

చెంచా తేనె, అరచెంచా దానిమ్మ రసం తీసుకొని బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని పెదవులకు అప్లై చేసుకొని 15 నుంచి 20 నిమిషాలు ఆరనివ్వాలి. ఆ తర్వాత నీటితో శుభ్రం చేసుకొని వెంటనే లిప్ బామ్ రాసుకోవాలి. ఇలా చేయడం వల్ల పెదాల్లోని తేమ ఎక్కువసేపు నిలిచి ఉంటుంది. ఈ క్రమంలో తేనె పెదాలకు తేమనందిస్తే, దానిమ్మ రసం వల్ల పెదాలకు గులాబీ మెరుపు వస్తుంది. తేనెలో పగిలిన పెదాలను నయం చేయడానికి యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉన్నాయని ప్రచురించింది.

పొడిబారిన పెదాల చర్మంపై మృతకణాలు ఎక్కువగా ఉంటాయి. వాటిని తొలగించుకోవడానికి స్క్రబ్ చేయాల్సి ఉంటుంది. అందుకు, పంచదార, తేనె, ఆలివ్ ఆయిల్, పెట్రోలియం జెల్లీ.. వంటివి చెంచా చొప్పున తీసుకోవాలి. ఈ క్రమంలో మొదట ఒక బౌల్‌లో తేనె, పంచదార బాగా కలుపుకొని అందులో ఆలివ్ నూనె కూడా వేసి కలుపుకోవాలి. ఆ తర్వాత పెట్రోలియం జెల్లీ కూడా జత చేసి మిక్స్ చేయాలి. ఆ తర్వాత ఈ మిశ్రమాన్ని కొద్దిగా తీసుకొని దాంతో పెదవులపై మ ృదువుగా మర్దన చేసుకోవాలి. కాసేపటి తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకొని వెంటనే లిప్‌బామ్ రాసుకుంటే మంచిది. ఫలితంగా, నిర్జీవమైన పెదాలు మ ృదువుగా మారతాయి. అలాగే ఈ ప్రక్రియను వారానికి రెండు సార్లు చేయడం వల్ల మెరుగైన ఫలితం ఉంటుంది.

తొక్క తీసిన కీరాదోస ముక్కను మెత్తగా చేసుకోవాలి. ఈ గుజ్జును పెదాలకు రాసుకొని 20 నిమిషాల పాటు ఆరనిచ్చి, ఆ తర్వాత చల్లని నీటితో కడిగేస్తే మేలు.

కొబ్బరి నూనె పొడిబారిన, పగిలిన పెదవులను మ ృదువుగా, నునుపుగా చేస్తుంది. సమపాళ్లలో గ్లిజరిన్, రోజ్ వాటర్ తీసుకొని మిశ్రమంగా చేసుకోవాలి. దీన్ని నిద్రపోయే ముందు పెదవులకు అప్లై చేసుకుంటే చక్కటి ఫలితం కనిపిస్తుంది.

విటమిన్ 'ఇ' నూనెతో పెదవులకు మ ృదువుగా మర్దన చేసుకోవాలి.

అలాగే పెదాల పోషణ అందించే సహజసిద్ధమైన లిప్ మాస్కులు, లిప్ బామ్‌లు ఉపయోగించడం ఉత్తమం.

# పోలవరం నిర్వాసితులను ముంచేశారు!

## గ్రామాల నుండి బలవంతంగా తరలించారు.. బాధితుల్లో అత్యధికులు గిరిజనులే



**అమరావతి, పతాకం న్యూస్:** 'పోలవరం నిర్వాసితులను ప్రభుత్వాలు ముంచేశాయి. ఉద్దేశపూర్వకంగా ప్రాజెక్టులో నీటిని నిల్వచేసి నిర్వాసితులను ముంపునకు గురిచేశాయి. సహజ న్యాయసూత్రాల ప్రకారం ఏదైనా ప్రాజెక్టు నిర్మించాలంటే దానికి భూములు ఇచ్చిన నిర్వాసితులకు తొలిప్రాధాన్యతగా పునరావాసం, పునర్నిర్మాణం చేపట్టి అనంతరం ప్రాజెక్టు నిర్మించాలి. కానీ పోలవరంలో ముందు ప్రాజెక్టు నిర్మించారు. పునరావాసాన్ని నిర్లక్ష్యం చేశారు' అని గ్రామీణాభివ ృద్ధి శాఖ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ పేర్కొంది. ఈ మేరకు రూపొందించిన నివేది కను పార్లమెంటుకు సమర్పించింది. ఈ నివేదికలో దిగ్భ్రాంతి కలిగించే అనేక విషయాలు ఉన్నాయి. 'ఆర్అండ్ఆర్ చట్టం 37-38 ప్రకారం నిర్వాసితులకు అన్ని సదుపాయాలు కల్పించి తరలించాల్సి ఉంది. తాగునీరు, డ్రైనేజీ, పాఠశాలలు, ఆస్పత్రులు వంటి సౌకర్యాలు కల్పించకముందే నిర్వాసితులను బలవంతంగా భయపెట్టి తరలించారు' అని తెలిపింది. అలాగే అన్ని సదుపాయాలు లేకుండా భూములు తీసుకోకూడదని ఉన్నా భూములు లాగేసుకున్నారని వెల్లడించింది, ఇప్పటికైనా వివరాలను ఆన్లైన్లో పెట్టాలని సిఫార్సు చేసింది. మొత్తం నిర్వాసితుల సంఖ్య 1,06,660 ఉంటే అందులో 56,504 కుటుంబాలు గిరిజనులవేనని కమిటీ ప్రత్యేకంగా ప్రస్తావించింది. ఈ నివేదికలో అనేక విస్తుగొలిపే విషయాలు ఉన్నాయి. పునరావాపం అమల్లో తీవ్రలోపాలు ఉన్నాయని, 2024 నవంబరు నాటికి పోలవరం ప్రాజెక్టు పనులు మొత్తంగా 53.47 శాతం, అందులో హెడ్వర్క్సు 74.27 శాతం, ప్రధాన డ్యామ్ పనులు 75.60 శాతం పూర్తయ్యాయని పేర్కొంది. అయితే భూసేకరణ, పునవారసం పనులు 22.66 శాతమే పూర్తయ్యాయని ప్రాజెక్టు నిర్మాణం చివరిదశకు చేరుకుంటున్న సమయంలో నిర్వాసితులకు న్యాయం చేయడంలో ఎందుకు ఇంత నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ప్రాజెక్టు పరిధిలోని ఏలూరు, అల్లూరి సీతారామరాజు జిల్లాలో 371 ఆవాసాలు, 222 రెవెన్యూ గ్రామాలు ముంపునకు గురవుతున్నాయని, 1,06,660 కుటుంబాల్లో సగానికిపైగా 56,504 కుటుంబాలు గిరిజనులవేనని పేర్కొంది. 2013 భూ సేకరణ చట్టం 41-42 ప్రకారం గిరిజనులు భూమి కోల్పోతే వారికి సాగుభూమి ఇవ్వాలని ఉన్నా క్షేత్రస్థాయిలో అమలు చేయలేదని పేర్కొంది. భూమి దొరకలేదనే పేరుతో బలవంతంగా నగదు అందగడుతున్నారని, స్వచ్ఛందంగా జరుగుతున్నట్లు కనిపించడం లేదని తెలిపింది.

వ్యక్తిగత సామూహిక హక్కులను గుర్తించకుండానే గ్రామసభలు నిర్వహించారని పేర్కొంది. ముఖ్యంగా పోడు భూములు సాగుచేసుకునేవారిని, భూమిలేని కూలీలను, మత్స్యకారులను నిర్వాసితుల జాబితాలో చేర్చడంలో అధికారులు విఫలమయ్యారని పేర్కొంది. భూముల ధరలను నిర్ధారించే సమయంలో పాత ధరలను పరిగణనలోకి తీసుకోవడంతో నిర్వాసితులకు అన్యాయం జరిగిందనీ నివేదిక తెలిపింది. దీనిలో సెక్షన్ 26-30 వరకూ ఉన్న నిబంధనలను ఏ మాత్రమూ పట్టించుకోలేదని తెలిపింది. భూమితోపాటు అందులో ఉన్న ఆస్తుల విలువనూ లెక్కగట్టలేదని తెలిపింది.

## వాగ్దేవి విద్యాసంస్థల అధినేత మహేష్ సేవలు అభినందనీయం




**కొత్తవలస, పతాకం న్యూస్ :** వాగ్దేవి విద్యాసంస్థల అధినేత కోటిని మహేష్ సేవలు అభినందనీయం అని శ్రీ సత్యసాయి దివ్యమ ృతం కుమార్ స్వామీజీ అన్నారు. విజయనగరం జిల్లా కొత్తవలస మండల కేంద్రంలో తుమికాపల్లి గ్రామం వద్ద ఉన్న వాగ్దేవి విద్యాసంస్థల అధినేత కోటిన మహేష్ జన్మదిన వేడుకలు కళాశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ సత్యసాయి దివ్యమ ృతం కుమార్ స్వామీజీ మరియు ప్రిన్సిపాల్ మరియు అసోసియేట్ ప్రొఫెసర్ తమిళనాడు డాక్టర్ జే. విన్సెంట్, ప్రొఫెసర్ ఆఫ్ ఫిజిక్స్ హెచ్ ఓ డి కేంబూరు చంద్రమౌళి తో కలిసి పాల్గొన్నారు. మోటివేషనల్ స్పీకర్ సచ్చా ఇనిస్టిట్యూట్స్ డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావు వి. ముందుగా కళాశాల అధినేత కోటిన మహేశ్వర రావు పుట్టినరోజు సందర్భంగా వందమంది విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగానే వందల సంఖ్యలో ఉన్న విద్యార్థుల సమక్షంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. వచ్చిన ముఖ్య అతిథులకు ఘనంగా సన్మానం చేశారు. కుమార్ స్వామీజీ మాట్లాడుతూ ఇదే కళాశాలలో నేను చదువుకున్నానని ఈరోజు ఇదే కళాశాలకి ముఖ్య అతిథిగా రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. రానున్న రోజుల్లో వాగ్దేవి విద్యా సంస్థల అభివ ృద్ధికి శ్రీ సత్య సాయి దివ్యమ ృతం సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు. వచ్చిన ముఖ్య అతిధులు అందరూ మాట్లాడుతూ కోటిన మహేశ్వరరావు సేవలు అభినందనీయమని, గత 30 సంవత్సరాల నుంచి కూడా రోజురోజుకి అభివ ృద్ధి దిశలో వాగ్దేవి విద్యాసంస్థలు వెళ్తున్నాయంటే కోటిన మహేశ్వరరావు చేస్తున్న సేవలని కొనియాడారు. అనంతరం కేక్ కట్ చేసి 700 మంది విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్వామీజీ చేతుల మీదగా కోటిన మహేశ్వర దంపతులకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాగ్దేవి విద్యాసంస్థల డైరెక్టర్ ప్రవీణ్ కుమార్, ప్రిన్సిపల్స్ సతీష్ ,సురేష్, లక్ష్మణరావు, రాజ్కుమార్, తదితర సిబ్బంది




## టీ20 ప్రపంచకప్ కోసం భారత జట్టు ప్రకటన... శుభ్‌మన్ గిల్ కు దక్కని చోటు



2026 టీ20 ప్రపంచకప్‌తో పాటు న్యూజిలాండ్‌తో జరగనున్న టీ20 సిరీస్ కోసం బీసీసీఐ జట్టును ప్రకటించింది. ఈ ఎంపికలో కీలకమైన పరిణామం చోటుచేసుకుంది. యువ ఆటగాడు శుభ్‌మన్ గిల్ కు వరల్డ్ కప్ టీమ్ లో చోటు దక్కలేదు. అతడిని వైస్ కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పించడమే కాకుండా, ఏకంగా జట్టు నుంచే తొలగించారు.

సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్‌గా కొనసాగనుండగా, ఆల్ రౌండర్ అక్షర్ పటేల్‌ను కొత్త వైస్ కెప్టెన్‌గా నియమించారు. వికెట్ కీపర్ జితేశ్ శర్మ స్థానంలో మంచి ఫామ్‌లో ఉన్న ఇషాన్ కిషన్‌కు సెలక్టర్లు అవకాశం కల్పించారు. అదేవిధంగా విధ్వంసకర బ్యాటర్ రింకూ సింగ్, ఆల్ రౌండర్ వాషింగ్టన్ సుందర్‌లకు కూడా జట్టులో చోటు దక్కింది.

ఈ జట్టు ఎంపికలో ఇటీవలి ప్రదర్శనలకు ప్రాధాన్యత ఇచ్చినట్లు స్పష్టంగా కనిపిస్తోంది. గిల్ ఫామ్ కోల్పోవడం, మరోవైపు ఇషాన్ కిషన్ నిలకడగా రాణించడం వంటి అంశాలు ఈ మార్పులకు కారణమయ్యాయని విశ్లేషకులు చెబుతున్నారు.

**భారత జట్టు:** సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్ (వైస్ కెప్టెన్), జస్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, సంజూ శాంసన్ (వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, ఇషాన్ కిషన్, రింకూ సింగ్.

# టీ20 సిరీస్ టీమిండియా కైవసం




దక్షిణాఫ్రికాతో ఐదు టీ20ల సిరీసను భారత్ ఘనంగా ముగించింది. తిలక్ వర్మ (42 బంతుల్లో 10 ఫోర్లు, 1 సిక్స్‌తో 73), హార్దిక్ పాండ్యా (25 బంతుల్లో 5 ఫోర్లు, 5 సిక్సర్లతో 63) తుఫాన్ ఇన్నింగ్స్‌తో చెలరేగగా.. బౌలింగ్‌లో స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి (4/53) తిప్పేయడంతో భారీ ఛేదనలో సఫారీలు 30 రన్స్ తేడాతో ఓడారు. దీంతో 3-1తో సూర్యకుమార్ సేన సిరీసను ఖాతాలో వేసుకుంది. మరోవైపు ఈ ఫార్మాట్‌లో భారత్‌కిది వరుసగా 8వ సిరీస్ కావడం విశేషం. శుక్రవారం జరిగిన ఈ మ్యాచ్‌లో ముందుగా భారత్ 20 ఓవర్లలో 5 వికెట్లకు 231 పరుగులు చేసింది. శాంసన్ (22 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సర్లతో 37), అభిషేక్ (21 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్స్‌తో 34) శుభారంభం అందించారు. బాష్‌కు రెండు వికెట్లు దక్కాయి. ఆ తర్వాత ఛేదనలో దక్షిణాఫ్రికా 20 ఓవర్లలో 8 వికెట్లకు 201 పరుగులు చేసి ఓడింది. డికాక్ (35 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్సర్లతో 65), బ్రెవిస్ (17 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సర్లతో 31) మాత్రమే రాణించారు. బుమ్రాకు రెండు వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా హార్దిక్, ప్లేయర్ ఆఫ్ ద సిరీసగా వరుణ్ చక్రవర్తి నిలిచారు. డికాక్ బాదినా..: భారీ ఛేదనను సఫారీలు కూడా దీటుగానే ఆరంభించారు. కానీ మధ్య ఓవర్లలో స్పిన్నర్ వరుణ్ ధాటికి చకచకా పెవిలియన్‌కు చేరి మూల్యం చెల్లించుకున్నారు. ఓపెనర్ డికాక్ తొలి ఓవర్‌లోనే హ్యాట్రిక్ ఫోర్లతో తన ఉద్దేశాన్ని చాటుకున్నాడు. మరో ఓపెన్ హెన్‌డ్రిక్స్ (13) ఇబ్బందిపడినా తను మాత్రం మూడో ఓవర్‌లో 6,4,4,4తో 23 పరుగులు రాబట్టాడు. ఈ జోరుకు పవర్‌ప్లేలో స్కోరు 67కి చేరింది. కానీ స్పిన్నర్ వరుణ్ తొలి ఓవర్‌లోనే హెన్‌డ్రిక్స్‌ను అవుట్ చేయడంతో మొదటి వికెట్‌కు 69 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. ఈ దశలో డికాక్‌కు వన్‌డౌన్ బ్యాటర్ బ్రెవిస్ సహకరించాడు. 30 బంతుల్లో ఫిఫ్టీ పూర్తి చేసిన డికాక్.. వరుణ్ ఓవర్‌లో 6,4 అటు బ్రెవిస్ 6,4తో 23 రన్స్ వచ్చాయి. ఆ వెంటనే హార్దిక్ ఓవర్‌లోనూ బ్రెవిస్ 4,6,4 బాదడంతో 10 ఓవర్లలో స్కోరు 118/1కి చేరింది. అయితే సజావుగా సాగుతున్న సఫారీల ఆటకు బుమ్రా బ్రేక్ వేశాడు. భారీ షాట్లతో చెలరేగుతున్న డికాక్‌ను తను రిటర్న్ క్యాచ్‌తో అవుట్ చేసి జట్టుకు రిలీఫనిచ్చాడు. తర్వాతి ఓవర్‌లోనే బ్రెవిసను హార్దిక్ వెనక్కి పంపడంతో మ్యాచ్ భారత్ చేతుల్లోకి వచ్చింది. మార్క్రమ్ (6), ఫెరీరా (0)లను వరుణ్ ఒకే ఓవర్‌లో అవుట్ చేయడంతో మరిక కోలుకోలేకపోయింది. చివర్లో లిండే (16), యాన్సెన్ (14) మెరుపులు ఓటమి అంతరాన్ని తగ్గించాయి.





# పవన్‌తో నటించడం ఒక గౌరవం: రాశీ ఖన్నా



పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా, దర్శకుడు హరీశ్ శంకర్ తెరకెక్కిస్తున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ఉస్తాద్ భగత్ సింగ్'. ఈ సినిమాలో కీలక పాత్ర పోషిస్తున్న నటి రాశీ ఖన్నా, తాజాగా షూటింగ్ సెట్స్ నుంచి కొన్ని ఆసక్తికరమైన బీటీఎస్ (బిహైండ్ ది సీన్స్) వీడియోలను అభిమానులతో పంచుకున్నారు. తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఈ వీడియోలను షేర్ చేసిన రాశీ ఖన్నా, "యాక్షన్ మరియు కట్ మధ్య నిశ్శబ్దం ఉంటుంది. కొన్నిసార్లు నవ్వులు కూడా ఉంటాయి" అంటూ దర్శకుడు హరీశ్ శంకర్‌ను ట్యాగ్ చేశారు. ఈ వీడియోలను చూస్తే, ఆమె షూటింగ్‌ను ఎంతో ఆస్వాదిస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. గతంలో కూడా పవన్ కల్యాణ్‌తో కలిసి పనిచే యడం ఒక గౌర వంగా భావిస్తున్నానని రాశీ పేర్కొన్న విషయం తెలిసిందే. ఆయన తో దిగిన ఒక సెల్ఫీని పంచు కుంటూ, ఈ సినిమా తనకు ఎప్ప టికీ గుర్తుండి పోయే మధుర జ్ఞాపకం అని ఆమె తెలిపారు. 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రంలో రాశీ 'శ్లోక' అనే ముఖ్యమైన పాత్రలో నటి స్తున్నట్లు చిత్ర బృందం గతం లో ప్రక టించింది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో శ్రీలీల మరో కథానాయికగా నటిస్తోంది. వీరితో పాటు పార్తిబన్, కేఎస్ రవికుమార్, రాంకీ, నవాబ్ షా, గౌతమి వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. గతంలో హరీశ్ శంకర్‌తో 'హైపర్', 'బెంగాల్ టైగర్' వంటి చిత్రాల్లో పనిచేసిన రాశీకి, పవన్ కల్యాణ్‌తో ఇది మొదటి సినిమా కావడంతో ప్రాజెక్ట్‌పై అంచనాలు నెలకొన్నాయి.

# నాని 'ది ప్యారడైజ్' నుంచి క్రేజీ అప్‌డేట్... 'బిర్యానీ'గా సంపూర్ణేశ్ బాబు!



నేచురల్ స్టార్ నాని కథానాయకుడిగా, 'దసరా' ఫేమ్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ది ప్యారడైజ్'. ఈ సినిమా నుంచి తాజాగా ఓ ఆసక్తికరమైన అప్‌డేట్‌ను చిత్రబ ృందం విడుదల చేసింది. ఇందులో సంపూర్ణేశ్ బాబు పోషిస్తున్న 'బిర్యానీ' అనే పాత్ర ఫస్ట్ లుక్‌ను శుక్రవారం పరిచయం చేశారు. హీరో నాని స్వయంగా తన ఎక్స్ ఖాతాలో ఈ పోస్టర్‌ను షేర్ చేశాడు.

ఈ ఫస్ట్ లుక్ పోస్టర్‌లో సంపూర్ణేశ్ బాబు చాలా క్రూరంగా కనిపిస్తున్నాడు. ఒక చేతిలో బీడీ తాగుతూ, మరో చేతిలో ఆయుధం పట్టుకుని ఉన్నాడు. చేతులకు రక్తపు మరకలు కూడా ఉండటం పాత్రపై ఆసక్తిని పెంచుతోంది. "సంపూ యాజ్ బిర్యానీ" అంటూ నాని చేసిన పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

'దసరా' వంటి బ్లాక్‌బస్టర్ హిట్ తర్వాత నాని, శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా కావడంతో 'ది ప్యారడైజ్'పై భారీ అంచనాలు నెలకొన్నాయి. 'దసరా' బాక్సాఫీస్ వద్ద రూ. 100 కోట్లకు పైగా వసూళ్లు సాధించి విమర్శకుల ప్రశంసలు అందుకున్న విషయం తెలిసిందే.

ఈ చిత్రంలో ప్రముఖ బాలీవుడ్ నటుడు రాఘవ్ జుయల్ కూడా ఓ కీలక పాత్రలో నటిస్తున్నాడు. జుయల్ ప్రతినాయకుడి పాత్ర పోషిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నాడు. ఎస్-ఎల్‌వి సినిమాస్ పతాకంపై భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని 2026 మార్చి 26న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నారు. తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళంతో పాటు ఇంగ్లీష్, స్పానిష్, బెంగాలీతో కలిపి మొత్తం 8 భాషల్లో ఈ సినిమా రిలీజ్ కానుంది.




# డబ్బు కోసమే సౌత్ సినిమాలు చేశానన్న రాధికా ఆప్టే



ఎటువంటి అంశంపైనైనా ముక్కు సూటిగా మాట్లాడే నటి రాధికా ఆప్టే, సినీ పరిశ్రమలో తన 20 ఏళ్ల ప్రయాణంపై మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా దక్షిణాది చిత్రాల్లో కేవలం డబ్బు కోసమే నటించాల్సి వచ్చిందని, ఆ సమయంలో కొన్ని భయంకరమైన అనుభవాలను ఎదుర్కొన్నానని ఆమె వెల్లడించారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో రాధికా ఆప్టే మాట్లాడుతూ.. "ఒకప్పుడు ఆర్థిక పరిస్థితుల వల్ల సౌత్ సినిమాలు చేయాల్సి వచ్చింది. ఆ సెట్స్‌లో కొన్నిసార్లు భయంకరమైన అనుభవాలు ఎదురయ్యాయి. మొత్తం సెట్‌లో నేనొక్కదాన్నే మహిళను ఉండేదాన్ని. మారుమూల ప్రాంతాల్లో షూటింగ్ జరిగేది. నా సిబ్బందిని కూడా అనుమతించేవారు కాదు. మహిళల గురించి అసభ్యకరమైన జోకులు వేస్తూ నన్ను చాలా అసౌకర్యానికి గురిచేశారు" అని తెలిపారు. "సాధారణంగా నేను ధైర్యంగా ఉంటాను. కానీ ఆ రోజుల గురించి ఆలోచిస్తే ఇప్పటికీ నా గుండె భయంతో వేగంగా కొట్టుకుంటుంది. ఏ నటికీ అలాంటి పరిస్థితి రాకూడదు" అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. బాలీవుడ్‌లోనూ తనకు కొన్ని చేదు అనుభవాలు ఎదురైనట్లు ఆమె చెప్పారు. "కొన్ని ఆఫర్ల కోసం కొందరిని కలిశాను. వాళ్లతో మాట్లాడాక మళ్లీ జీవితంలో కలవకూడదని నిర్ణయించుకున్నాను. వాళ్లు ఇండస్ట్రీలో చాలా పేరున్న వ్యక్తులు. వాళ్ల పేర్లు చెబితే అందరూ ఆశ్చర్యపోతారు" అని రాధిక పేర్కొన్నారు. 2005లో హిందీ సినిమాతో నటిగా అరంగేట్రం చేసిన రాధికా ఆప్టే.. ఆ తర్వాత తమిళం, మరాఠీ, మలయాళ చిత్రాల్లోనూ నటించారు. 2010లో 'రక్త చరిత్ర' సినిమాతో ఆమె టాలీవుడ్ ప్రేక్షకులకు పరిచయమయ్యారు.

Edited, Printed, Published & Owned by **LEKKALA SREENU** and Published from D.NO: 4-14/5-201, Revenue Ward NO. 57, Aganampudi, Near Toll Gate, Duvvada, Talarivanipalem,VISAKHAPATNAM, AP-530049 and Printed at **Guddapuvalasa Ramani**, D.No. 18-135/1/1, Opp. Apollo Hospital, Pedagadhili, VISAKHAPATNAM, A.P.-530040. E-mail: Pathakamnews.ap@gmail.com, **Mobile No: 7097975757, Reg No. APTEL/25/A2082**